విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA
Telangana | సంపుటి: 1, సంచిక: 152 | volume: 1, Issue:152 | మంగళవారం 30 డిసెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00

## కేసీఆర్ ఎందుకు వెళ్లిపోయారో ఆయననే అడగాలి సీఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్:** మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కె. చంద్రశేఖర్ రావు అసెంబ్లీ నుంచి ఎందుకు వెళ్లిపోయారో తనకు తెలియదని, ఆ ప్రశ్న ఆయనకే అడగాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ లాబీలో మీడియా ప్రతినిధులను కలిసిన సీఎం, ఈ సందర్భంగా కేసీఆర్ అసెంబ్లీ నుంచి వెళ్లిపోవడంపై జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు స్పందించారు. కేసీఆర్‌తో తాను ఏం మాట్లాడానో మీకెందుకు చెప్పాలని చమత్కరిస్తూ సమాధానం ఇచ్చారు.నిఅసెంబ్లీకి వచ్చిన కొద్ది నిమిషాల్లోనే కేసీఆర్ బయటకు వెళ్లిపోయిన అంశంపై ఆయననే అడగాలని సీఎం సూచించారు. అనంతరం మాట్లాడుతూ అసెంబ్లీ లాబీని పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో తీర్చిదిద్దుతామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యేలు, మీడియా ప్రతినిధులకు కూడా లాబీలో యాక్సెస్ కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. బడ్జెట్ సమావేశాల నాటికి మండలి వ్యవహారాలను పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోందని వెల్లడించారు.నిమీడియాతో చిట్‌చాట్ అనంతరం సీఎం అసెంబ్లీ ఛాంబర్‌కు చేరుకుని మంత్రులు, ప్రభుత్వ విప్‌లతో భేటీ అయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై నేతలకు దిశానిర్దేశం చేయనున్నట్లు సమాచారం. కొద్దిసేపట్లో బీఏసీ సమావేశం జరగనుండగా, అసెంబ్లీ పనిదినాలన ఖరారు చేయనున్నారు.నిఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శాసనమండలి భవన పునరుద్ధరణ పనులను కూడా పరిశీలించారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్లతో కలిసి మండలి సమావేశ మందిరంలో జరుగుతున్న పునరుద్ధరణ, మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేస్తూ, శాసనసభశాసనమండలి సమావేశాలు గౌరవప్రదంగా, సౌకర్యవంతంగా నిర్వహించేలా పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రజాస్వామ్య సంస్థలకు తగిన వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు.


# దేశంలో ఎక్కడ ఉన్నా

## చొరబాటుదారులను వెనక్కి పంపిస్తాం: అమిత్ షా



**గువాహటి:** భారతదేశంలో ఎక్కడ ఉన్నా బంగ్లాదేశ్ చొరబాటుదారులను వెనక్కి పంపిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. అసోంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, సరిహద్దులు దాటి రాష్ట్రంలోకి చొరబడిన బంగ్లాదేశీయులు స్థానిక ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలు, గుర్తింపులకు ముప్పుగా మారుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వారిని ఓటు బ్యాంకుగా చూస్తోందని తీవ్రంగా ఆరోపించారు.నిఆ ఓటు బ్యాంకును కాపాడుకోవడానికే ప్రతిపక్ష కూటమి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వ్యతిరేకిస్తోందని అమిత్ షా విమర్శించారు. అసోంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఏళ్లు అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్ర అభివృద్ధి కోసం గణనీయమైన చర్యలు తీసుకోలేదని దుయ్యబట్టారు. దీనికి భిన్నంగా ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజల సాంస్కృతిక గుర్తింపును కాపాడటంతో పాటు సమగ్ర అభివృద్ధిపై దృష్టి పెట్టిందని పేర్కొన్నారు.నిబంగ్లాదేశ్ చొరబాటుదారులు ఆక్రమించుకున్న లక్షకు పైగా బిఘాల భూమిని హిమంత బిశ్వ శర్మ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుందని అమిత్ షా కొనియాడారు. రాష్ట్రంలో పాతుకుపోయిన చొరబాటుదారులను పూర్తిగా నిర్మూలించాలంటే భారతీయ జనతా పార్టీకి మరో అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. గత పదకొండు ఏళ్లలో బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలోని పలు మిలిటెంట్ సంస్థలతో శాంతి ఒప్పందాలు కుదుర్చుకుని శాంతిభద్రతలను మెరుగుపరిచిందని ఆయన గుర్తు చేశారు.

## బతికున్న రోగిని చనిపోయినట్టుగా ప్రకటింపు ప్రభుత్వ ఆసుపత్రిలో కలకలం



**లక్నో:** ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ప్రభుత్వ ఆసుపత్రిలో చోటుచేసుకున్న ఘటన అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. బతికున్న రోగిని చనిపోయినట్టుగా వైద్యులు ప్రకటించడంతో ఆసుపత్రిలో గందరగోళం నెలకొంది. దీంతో పోలీసులకు సమాచారం అందించగా, వారు వినోద్ బంధువులతో కలిసి ఆసుపత్రికి చేరుకున్నారు. పరిశీలనలో వినోద్ బతికే ఉండగా, పక్క బెడ్‌పై ఉన్న వృద్ధుడే మృతి చెందినట్టు స్పష్టమైంది. వృద్ధుడి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. అనంతరం వినోద్ కుటుంబ సభ్యులు ఆసుపత్రి నుంచి వెళ్లిపోయారు.నిఈ ఘటనతో ఆసుపత్రిలో తీవ్ర కలకలం రేగింది. వైద్య నిర్లక్ష్యంగా భావించిన అధికారులు తక్షణమే చర్యలు చేపట్టారు. జూనియర్ రెసిడెంట్ వైద్యుడు, నర్సుతో పాటు మరో సిబ్బందిని సస్పెండ్ చేశారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. వైద్య వ్యవస్థలో నిర్లక్ష్యం తలెత్తకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు.

## రేబిస్ భయాందోళనడ గ్రామంలో ముందస్తు టీకాలు




**లక్నో :** ఉత్తరప్రదేశ్లోని బుదౌన్ జిల్లాలో రేబిస్ వ్యాధి కలకలం రేపింది. పిప్రౌలి గ్రామానికి చెందిన ఓ గేదె రేబిస్ లక్షణాలతో మృతి చెందడంతో గ్రామస్తుల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. పరిస్థితి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యలుగా గ్రామంలోని సుమారు రెండు వందల మందికి యాంటీ రేబిస్ టీకాలు వేశారు.నిగ్రామంలో డిసెంబర్ 23న నిర్వహించిన కర్మ కార్యక్రమానికి వచ్చిన వారికి భోజనంలో రైతా వడ్డించారు. ఈ రైతా తయారీకి ఉపయోగించిన పాలు అదే గ్రామానికి చెందిన గేదెవి కావడం కలవరానికి కారణమైంది. ఆ గేదెను కొద్ది రోజుల ముందు ఓ కుక్క కరిచినట్టు గ్రామస్తులు తెలిపారు. అనంతరం డిసెంబర్ 26న ఆ గేదె అకస్మాత్తుగా మృతి చెందగా, మరణానికి ముందు రేబిస్ లక్షణాలు కనిపించాయని వెల్లడించారు.నిఈ సమాచారం అందుకున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గ్రామానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. చనిపోయిన గేదె పాలతో తయారైన రైతా తిన్న వారికి కూడా రేబిస్ వ్యాధి సోకే అవకాశం ఉందని భావించి, ముందస్తు జాగ్రత్తగా అందరికీ యాంటీ రేబిస్ టీకాలు వేశారు. ప్రస్తుతం గ్రామంలో ఎవరికీ రేబిస్ లక్షణాలు లేవని, భయపడాల్సిన అవసరం లేదని వైద్యులు స్పష్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జంతువుల కాట్లకు గురైతే వెంటనే వైద్య సహాయం పొందాలని సూచించారు.

## ప్రపంచ ర్యాపిడ్ చెస్‌లో భారత్‌కు కాంస్యం




**హైదరాబాద్:** ఫైడ్ ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ 2025లో కాంస్య పతకం సాధించి భారతదేశానికి గర్వకారణంగా నిలిచిన తెలంగాణ గర్వకారణం హంపి కోనేరు, అర్జున్ ఎరిగైసీలకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అంతర్జాతీయ వేదికపై అసాధారణ ప్రతిభ, ఏకాగ్రత, పట్టుదలతో ఆడిన ఈ ఇద్దరు గ్రాండ్‌మాస్టర్లు మరోసారి భారత చెస్ ఖ్యాతిని ప్రపంచానికి చాటారు.నికఠిన పోటీ మధ్యలోనూ సమర్థవంతమైన ఆటతీరు ప్రదర్శించి కాంస్య పతకం సాధించడం యువ చెస్ క్రీడాకారులకు గొప్ప ప్రేరణగా నిలుస్తోందని క్రీడా వర్గాలు ప్రశంసిస్తున్నాయి. ముఖ్యంగా ర్యాపిడ్ చెస్‌లో వ్యూహాత్మక ఆలోచన, వేగవంతమైన నిర్ణయాలతో విజయం సాధించడం వారి ప్రతిభకు నిదర్శనమని పేర్కొంటున్నారు.నిఈ విజయం ద్వారా భారతదేశం అంతర్జాతీయ చెస్‌లో మరింత బలంగా నిలుస్తోందని, భవిష్యత్తులో ఇంకా గొప్ప విజయాలు సాధించాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. రాబోయే పోటీల్లో మరిన్ని పతకాలు సాధించి దేశానికి మరింత కీర్తి తీసుకురావాలని హంపి కోనేరు, అర్జున్ ఎరిగైసీలకు క్రీడాభిమానులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## ఉన్నావ్ అత్యాచార కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



**న్యూఢిల్లీ:** ఉన్నావ్ అత్యాచార కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో నిందితుడు కుల్దీప్ సెంగర్కు విధించిన జీవిత ఖైదును నిలిపివేస్తూ, అతనికి బెయిల్ మంజూరు చేసిన ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే విధించింది. డిసెంబర్ 23న హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు ప్రస్తుతం అమల్లో ఉండవని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.నికుల్దీప్ సెంగర్‌పై నమోదైన కేసులో అతను దోషిగా తేలిన వాస్తవాలను విస్మరించలేమని భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన బెయిల్ ఉత్తర్వులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే, హైకోర్టు ఉత్తర్వును సవాల్ చేస్తూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై సమాధానం ఇవ్వాలని కుల్దీప్‌కు నోటీసులు జారీ చేశారు.నిఈ కేసు వివరాల్లోకి వెళ్తే, 2017లో ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్ ప్రాంతానికి చెందిన ఓ మైనర్ బాలికను కుల్దీప్ సెంగర్ కిడ్నాప్ చేసి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ కేసు తీవ్రతను దృష్టిలో పెట్టుకుని 2019 ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కేసును యూపీలోని ట్రయల్ కోర్టు నుంచి ఢిల్లీకి బదిలీ చేశారు. సంబంధిత ఇతర కేసులను కూడా అదే సమయంలో బదిలీ చేశారు.నిఇటీవల ఈ కేసుపై విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు, కుల్దీప్ సెంగర్ ఇప్పటికే ఏడు సంవత్సరాల ఐదు నెలలు జైలులో గడిపాడని పేర్కొంటూ శిక్షను నిలిపివేస్తూ షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అయితే ఈ తీర్పుపై బాధితురాలి తరపు న్యాయవాదులు, సీబీఐ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తాజాగా సుప్రీంకోర్టు జోక్యంతో ఈ కేసులో మరోసారి కీలక మలుపు తిరిగింది.

## వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి




**-ఎస్ఐ కె వినయ్ కుమార్...**

**జహీరాబాద్, డిసెంబర్ 29 (మన వార్త):** నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జహీరాబాద్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె వినయ్ కుమార్ ప్రజలకు సూచించారు. సంబరాల పేరుతో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. రహదారులపై కేక్ కటింగ్ చేయరాదని, హోటళ్ళు, రెస్టారెంట్లు సమయ పాలన పాటించాలని, ఈవెంట్లలో డ్రగ్స్, నిషేధిత పదార్థాలు వినియోగిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, మద్యం సేవించి వాహనం నడిపితే భారీ జరిమానా, లైసెన్స్ రద్దు తో పాటు జైలు శిక్ష తప్పదన్నారు. పట్టణంలో ప్రత్యేక పోలీసు తనిఖీ బృందాలు ఉంటాయని, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, అతివేగం, సైలెన్సర్ శబ్దాలతో ఇబ్బంది కలిగించే వాహనాలను సీజ్ చేయబడునన్నారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై షీ టీమ్స్ నిఘా ఉంటుందని, అత్యవసర సహాయం కొరకు డైల్ 100 లేదా 112 కు ఫోన్ చేయాలన్నారు. ప్రజలందరూ బాధ్యతాయుతంగా వేడుకలు జరుపుకుంటూ, పోలీసులకు సహకరించాలని ఎస్ఐ కోరారు.

## మాజీ సర్పంచ్ లను అరెస్టు చేసిన పోలీసులు



**జహీరాబాద్, డిసెంబర్ 29 (మన వార్త):** న్యాల్కల్ మండల్ మల్గి గ్రామ మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి ని, బిఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి ని హద్నూర్ పోలీసులు అరెస్టు చేశారు. సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు విడుదల చెయ్యాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచ్ లు సోమవారం అసెంబ్లీ ముట్టడికి పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ముట్టడికి బయలు దేరిన మాజీ సర్పంచ్ జట్గొండ మారుతిని మధ్య మార్గంలో అరెస్టు చేసి హద్నూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి




**-న్యూ ఇయర్ వేడుకల వేళ..**
**-హద్దులు దాటితే కఠిన చర్యలు తప్పవు ...!**
**-మధిర ,రూరల్,ఎస్సై లక్ష్మీ భార్గవి...**

**మధిర డిసెంబర్ 29 ( మన వార్త ):** న్యూ ఇయర్ వేడుకల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి మధిర రూరల్ ప్రజలకు సూచించారు. న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వేడుకలను కుటుంబ సమేతంగా, ఇళ్లలో సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్, రాష్, రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దన్నారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో శుభాకాంక్షలు తెలుపుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రణాళికలు రూపొందించుకోవాలని విద్యార్థులకు, యువతకు వారు సూచించారు.

## న్యూ ఇయర్ వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి: జిల్లా ఎస్పీ

**-డిసెంబర్ 31న జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు..**
**-డీజేలు,అధిక శబ్ద పరికరాలపై పూర్తి నిషేధం..**

**రాజన్న సిరిసిల్ల డిసెంబర్ 29 (మన వార్త ప్రతినిధి):** ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్ జిల్లా ప్రజలకు



ఒక ప్రకటనలో తెలిపారు.న్యూ ఇయర్ వేడుకల పేరుతో ప్రజా భద్రతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.డిసెంబర్ 31న జిల్లా వ్యాప్తంగా పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు,వాహన తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపడం,ర్యాష్ డ్రైవింగ్,బైక్ రేసింగ్,ట్రిబుల్ రైడింగ్,సైలెన్సర్ తొలగించి శబ్ద కాలుష్యం సృష్టించే వారిపై కేసులతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.న్యూ ఇయర్ సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలకు తప్పనిసరిగా పోలీసుల నుంచి ముందస్తు అనుమతులు తీసుకోవాలని సూచించారు.నిబంధనలకు విరుద్ధంగా డీజేలు,అధిక శబ్ద పరికరాలు ఏర్పాటు చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని తెలిపారు.డిసెంబర్ 31న జిల్లా వ్యాప్తంగా డీజేలు పూర్తిగా నిషేధమని,నిబంధనలు ఉల్లంఘిస్తే డీజేలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే,వారికి వాహనాలు ఇచ్చిన యజమానులు,తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని,వారి వల్ల ప్రమాదం జరిగితే సంరక్షకులపై కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో,ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవించినా కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు.ఇళ్లు,ప్రైవేట్ ఆస్తులు,వీధి దీపాలపై రాళ్లు వేయడం,ఆస్తులను ధ్వంసం చేయడం,మహిళలను ఇబ్బంది పెట్టడం లేదా అసభ్యంగా ప్రవర్తిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నూతన సంవత్సర వేడుకల్లో నిషేధిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు.నిబంధనల ఉల్లంఘనలను ప్రజలు వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని,సమాచారం అందిన వెంటనే పోలీసులు స్పందిస్తారని తెలిపారు.ప్రజలు,యువత బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తూ నూతన సంవత్సరాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు.2026 సంవత్సరం ప్రజలందరికీ మంచికలగాలని కోరుతూ జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరఫున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన మాజీ సర్పంచ్‌లు అరెస్ట్..



**ఇల్లంతకుంట,డిసెంబర్ 29 (మన వార్త ప్రతినిధి):** పెండింగ్ బిల్లుల కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సర్పంచ్‌లను హైదరాబాద్‌లో అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వగా,సోమవారం ఇల్లంతకుంట మండలంలోని మాజీ సర్పంచ్‌లు కట్ట వెంకట్ రెడ్డి,కేతిరెడ్డి అనసూయ వెంకటనర్సింహా రెడ్డి,ఉడుతల వెంకన్న,బిల్లవేణి పర్శరాంను ఇల్లంతకుంట పోలీసులు అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## అల్వాల్ డిప్యూటీ కమిషనర్‌గా పోలె బోయిన భోగేశ్వరులు పదవి బాధ్యతలు స్వీకరణ



**-సర్కిల్ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తాను ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా పోలె బోయిన భోగేశ్వరులు....**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా డిసెంబర్ 29 మన వార్త:** అల్వాల్ సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్‌గా పోలె బోయిన భోగేశ్వరులు సోమవారం అధికారికంగా పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అల్వాల్ సర్కిల్‌ను సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ, పారదర్శకమైన పాలన అందించేందుకు తాను పూర్తిస్థాయిలో కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.నిమౌలిక వసతులపై సమగ్ర సమీక్షనిపదవి స్వీకరణ అనంతరం కార్యాలయ సిబ్బందితో సమావేశమైన పోలె బోయిన భోగేశ్వరులు, సర్కిల్ పరిధిలోని మౌలిక వసతుల పరిస్థితిపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. పారిశుద్ధ్యం, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, వీధి దీపాలు వంటి అంశాలపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యలను గుర్తించి, వాటికి తక్షణ పరిష్కారం చూపాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.నిప్రజలకు భరోసా ఇచ్చే పాలననిప్రజలతో నేరుగా మమేకమై పనిచేయడమే తన పని విధానమని ఆయన తెలిపారు. అధికారులు ప్రజలకు భయంగా కాకుండా భరోసాగా ఉండాలని, కార్యాలయానికి వచ్చే ప్రతి పౌరుడిని గౌరవంతో చూడాలని సూచించారు. ప్రజలు ఎలాంటి సంకోచం లేకుండా తమ సమస్యలను తెలియజేయగలిగే విధంగా వ్యవస్థ ఉండాలని అన్నారు. అల్వాల్ సర్కిల్‌లోని ప్రతి కాలనీ, బస్తీ, అపార్ట్‌మెంట్‌కు సమాన ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు.నిపారిశుద్ధ్యం, డ్రైనేజీపై ప్రత్యేక దృష్టినిప్రత్యేకంగా పారిశుద్ధ్యం, చెత్త సేకరణ, అక్రమ నిర్మాణాల నియంత్రణ, వరదల నివారణకు డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పోలె బోయిన భోగేశ్వరులు వెల్లడించారు. వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని, అవసరమైన ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని తెలిపారు.నిసమన్వయంతోనే అభివృద్ధినిప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, కాలనీ సంక్షేమ సంఘాలతో సమన్వయం చేసుకొని సర్కిల్ అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేస్తామని చెప్పారు. ప్రజల సహకారం లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని, అందరూ కలిసి ముందుకు వస్తే అల్వాల్ సర్కిల్‌ను ఆదర్శవంతమైన సర్కిల్‌గా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు.నిఫిర్యాదులకు వేగవంతమైన పరిష్కారంనిప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, కార్యాలయానికి వచ్చే ప్రతి ఫిర్యాదును గౌరవంతో స్వీకరించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటానని పోలె బోయిన భోగేశ్వరులు భరోసా ఇచ్చారు. ప్రజలు నేరుగా గానీ, అధికారిక మార్గాల్లో గానీ తమ సమస్యలను తెలియజేయవచ్చని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.నిశుభాకాంక్షలు వెల్లువనిఈ సందర్భంగా పలువురు అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన పోలె బోయిన భోగేశ్వరుల నేతృత్వంలో అల్వాల్ సర్కిల్ మరింత అభివృద్ధి చెందుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ 'మన వార్త' రిపోర్టర్ అంతోని, సిటీ విజన్ రిపోర్టర్ రవి గౌడ్ కలిసి నూతన డిప్యూటీ కమిషనర్ పోలె బోయిన భోగేశ్వరులకు శాలువా కప్పి ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలియజేస్తూ హృదయపూర్వక స్వాగతం పలికారు.



## మండల ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన అనంతారం పాలకవర్గం..




**ఇల్లంతకుంట,డిసెంబర్ 29 (మన వార్త ప్రతినిధి)** ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గం సోమవారం స్థానిక మండల ఎస్సై సిరిసిల్ల అశోక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సమావేశంలో సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం,ఉపసర్పంచ్ కదం జయంత్,వార్డు సభ్యులు గోనపల్లి లావణ్య,వెంకటేశం,గ్రామ నాయకుడు వొల్లాల నరసయ్య పాల్గొన్నారు.సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం మాట్లాడుతూ,గ్రామంలో శాంతియుత వాతావరణం ఉండాలంటే ప్రజలు,పోలీసులు,గ్రామపాలకవర్గం కలిసి పనిచేయాలని తెలిపారు.ప్రజలు భయంలేకుండా జీవించే పరిస్థితులు ఉంటేనే గ్రామం ముందుకు సాగుతుందని అన్నారు.గ్రామంలో ఎలాంటి అనుకోని సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా పోలీస్ శాఖతో సమన్వయంగా పనిచేస్తామని పాలకవర్గం స్పష్టం చేసింది.

## డాక్టరేట్ విజయాన్ని రాజన్న సిరిసిల్లలో ఘనంగా స్వీకరింపు...

**-నాయకులు,సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు...**

**రాజన్న సిరిసిల్ల,డిసెంబర్ 29 (మన వార్త ప్రతినిధి):** రాజన్న సిరిసిల్లలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయాన్ని దర్శించిన డాక్టరేట్ పూర్తి చేసిన పెండ్యాల విక్రమార్క వారిని నర్మేట రమేష్ అడ్వకేట్,రాష్ట్ర ఉపాధ్యక్షుల ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా



భవన నిర్మాణ కార్మిక సంఘం,జిల్లా అధ్యక్షులు మరియు అపాద్బాంధవ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అక్కేనాపెల్లి భాస్కర్ విక్రమార్క వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు.జిల్లా అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ,ఎన్నో అడ్డంకులు ఎదుర్కొని ఇంత స్థాయికి ఎదిగిన,డాక్టరేట్ సాధించి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులుగా ఎదిగిన విక్రమార్క గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సత్కారంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు అక్కేనాపెల్లి భాస్కర్,నర్మేట రమేష్ అడ్వకేట్,నవీన్ అడ్వకేట్,గంగాధర్ అడ్వకేట్,సారన్న,అఖిల్,జహీర్,సుకుమార్,నవీన్ (లడ్డు),నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ చర్యలపై ఆశావర్కర్ల ఆందోళన..

**-తప్పుడు సమాచారంతో ఆశావర్కర్లకు ఇబ్బందులు...**

**ఇల్లంతకుంట,డిసెంబర్ 29 (మన వార్తా ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని ఆశావర్కర్లు ప్రభుత్వ ఆరోగ్య శాఖలో




అనునిత్యం పనిచేస్తూ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా సేవలందిస్తున్నారని,అలాంటి ఆశావర్కర్లను అనవసర ఇబ్బందులకు గురిచేయడం తగదని ఆశావర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు సొల్లు శాంత,కార్యదర్శి తడుకపెల్లి అరుణ పేర్కొన్నారు.సోమవారం రోజున రాష్ట్రవ్యాప్తంగా ఎలాంటి చలో హైదరాబాద్,అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాలు లేనప్పటికీ,సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఆశావర్కర్లు అసెంబ్లీకి వెళ్తున్నారనే తప్పుడు సమాచారంతో ఇల్లంతకుంట మండలంలోని పోలీస్ స్టేషన్ల నుంచి ఆశావర్కర్లకు ఫోన్‌లు చేయడం,వారి ఇండ్ల వద్దకు వెళ్లి విచారణ చేయడం వంటి చర్యలు చేపట్టారని తెలిపారు.అంతేకాకుండా,కొంతమంది ఆశావర్కర్లను నిన్న సాయంత్రం పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి సంతకాలు పెట్టించుకోవడం,రేపు ఉదయం కూడా పోలీస్ స్టేషన్‌కు వచ్చి సంతకాలు పెట్టాలని చెప్పడం వల్ల ఆశావర్కర్లు భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం,సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తప్పుడు సమాచారంతో ఆశావర్కర్లను ఇబ్బందులకు గురిచేయడం మానివేసి,వారి సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల ఆశావర్కర్ల యూనియన్ నాయకులు సొల్లు శాంత,తడుకపెల్లి అరుణతో పాటు సావనపెల్లి లక్ష్మీ,మంజులు,లక్ష్మీ,శ్యామల,పద్మ,మమత,భారతి మరియు వివిధ గ్రామాల ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# అల్వాల్‌లో డ్రైనేజీ కనెక్షన్‌కు అనుమతి కొరకు

## ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 29 మన వార్త:**అల్వాల్ ప్రాంతంలో ఉన్న ఆయూ అపార్ట్‌మెంట్స్‌కు ప్రధాన మున్సిపల్ డ్రైనేజీ లైన్‌కు కనెక్షన్ తీసుకునేందుకు అవసరమైన రోడ్ కట్టింగ్ పనులకు సంబంధిత శాఖల నుంచి అనుమతి లభించింది. ఈ మేరకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులు అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ పోలె బోయిన భోగేశ్వరులకు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.నిఆయూ అపార్ట్‌మెంట్స్‌కు డ్రైనేజీ కనెక్షన్ మంజూరు చేయాలని కోరుతూ, సంబంధిత బిల్డర్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్ఎస్‌బీ), జీహెచ్ఎమ్‌సీ అల్వాల్ సర్కిల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. రోడ్ కట్టింగ్‌కు అవసరమైన అనుమతులు మంజూరు కావడంతో పనులకు మార్గం సుగమమైంది.నిఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని అన్నారు. డ్రైనేజీ కనెక్షన్ మంజూరు కావడం వల్ల పారిశుధ్య సమస్యలు పూర్తిగా పరిష్కారమై, స్థానిక ప్రజలకు పెద్ద ఎత్తున ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు.నిఈ కార్యక్రమంలో రామేశ్వర్ నగర్ ప్రెసిడెంట్ వీరయ్య, శివానగర్ కాలనీ మాజీ ప్రెసిడెంట్ రాములు తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు. డ్రైనేజీ పనుల నిమిత్తం భవనం ముందు రహదారిని తాత్కాలికంగా కట్ చేసి, పనులు పూర్తయిన వెంటనే మునుపటిలా రహదారిని పునరుద్ధరిస్తామని సంబంధిత బిల్డర్ హామీ ఇచ్చారు.నిప్రతిపాదనను పరిశీలించిన అధికారులు నిబంధనల ప్రకారం అనుమతులు మంజూరు చేస్తూ, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నిస్థానికులు మాట్లాడుతూ, ప్రశాంత్ రెడ్డి చొరవతో తమ సమస్యకు పరిష్కారం లభించిందని, అలాగే అధికారుల సమయానుకూల స్పందన అభినందనీయమని పేర్కొన్నారు.

# ఎస్ టి యు కాలమానిని ఆవిష్కరించిన మండల అధికారులు...




**చిన్న శంకరంపేట డిసెంబర్ 29 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం వద్ద తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యాలెండర్ను మండల విద్యాధికారి పుష్పవేని, తహసిల్దార్ ప్రభుదాన్, ఎంపీడీవో దామోదర్, లు ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఎస్టీయూ మండల అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న పనులు అన్నింటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారి డిమాండ్ చేశారు పెండింగ్ డిఏలను ఫిట్మెంట్లను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని వారు కోరారు ఉపాధ్యాయ సమస్యల పైన నిరంతరం ఎస్టియు పోరాడుతుందని ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు అన్నిటిని పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్, మండల అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సతీష్, ఆర్థిక కార్యదర్శి శివకుమార్, జిల్లా ఎస్టియు నాయకులు శివప్రసాద్, నాగరాజు, వినయ్, మండల ఎస్టీ నాయకులు వేణుగోపాల్, రాజేశ్వర్ రెడ్డి, హనుమంతు, నరేష్, శ్రీకాంత్, వేణు, బల్ల శ్రీకాంత్, సిఆర్పి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు


# గల్ఫ్ బాధితులను ఆదుకోండి

**-కార్మిక శాఖ అదనపు కమిషనర్ కు వినతి పత్రం అందజేత...**
**-త్వరలో సమావేశం ఏర్పాటు చేద్దామని హామీ...**
**-అదనపు కమిషనర్ డా. గంగాధర్...**



**మన వార్త ప్రతినిధి, ముస్తాబాద్:** గల్ఫ్ దేశాల నుంచి వాపస్ వచ్చిన కార్మికుల పునరావాసం,పునరేకీకరణ గురించి కార్మికశాఖ పక్షాన ఒక కార్యాచరణ తీసుకోవాలని గల్ఫ్ కార్మిక సంఘాల ప్రతినిధుల బృందం సోమవారం హైదరాబాద్ లోని టి. అంజయ్య భవన్ లో, తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ అదనపు కమీషనర్ డా. గంగాధర్ కు ఒక వినతిపత్రం సమర్పించారు.ఈ విషయంపై త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేద్దామని డా.గంగాధర్ తెలిపినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన గల్ఫ్ జేఏసీ జిల్లా కోకన్వీనర్ తోట దర్మేందర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోనిప్రతినిధి బృందం మంద భీంరెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల,రత్నగిరి వంశీ గౌడ్, వసంత్ రెడ్డి, గొల్లపల్లి సత్యం గౌడ్, గజ్జెల అశోక్, బుర్ర తిరుపతి గౌడ్, సయ్యద్ మహబూబ్, చిట్ల మధు, తోట రమేష్, మోత్కూరి నవీన్ గౌడ్, కొక్కుల నవీన్తో పాటు మైగ్రంట్ హెల్ప్ డెస్క్ సిబ్బంది భవాని, భార్గవి, సువర్చల తదితరులు ఉన్నారు.

## అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 29 మన వార్త:**అల్వాల్ సర్కిల్‌కు నూతన డిప్యూటీ కమిషనర్‌గా పోలె బోయిన భోగేశ్వరులు సోమవారం అధికారికంగా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ (బీఆర్ఎన్) నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.నిడిప్యూటీ కమిషనర్ భోగేశ్వరులను కలిసిన వారిలో టిఆర్ఎస్ నాయకులు మహేష్ చెలిమెల, మహమ్మద్ జావిద్, ప్రశాంత్ రెడ్డి, నర్ల సురేష్, వీరయ్య, వంశీ, సాయి, సులోచన, వర్ష, శారద తదితరులు పాల్గొన్నారు. అల్వాల్ సర్కిల్‌ను సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని నాయకులు ఆకాంక్షించారు.నిఈ సందర్భంగా డిసి. భోగేశ్వరులు మాట్లాడుతూ, అల్వాల్ సర్కిల్‌లో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. అధికార యంత్రాంగం సమన్వయంతో ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.నిప్రజా ప్రతినిధులు, నాయకుల సహకారంతో అల్వాల్ సర్కిల్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని నూతన డిప్యూటీ కమిషనర్ భోగేశ్వరులు స్పష్టం చేశారు.

# మా వ్యవసాయ భూమిలోకి వెళ్లేందుకు దారి కల్పించండి రైతుల ఆందోళన...

**-స్పందించిన తహశీల్దార్ వెంచర్ యజమానితో మాట్లాడి సమస్యను పరిష్కరించిన గ్రేసి బాయ్...**



**నార్సింగి డిసెంబర్ 29 ( మన వార్త ప్రతినిధి)** నార్సింగ్ మండలం సంకాపూర్ గ్రామ శివారులో శ్రీకర హౌసింగ్ అనే కంపెనీకి సంబంధించిన వెంచర్ ఘనన ఏర్పాటు చేశారు. వెంచర్ ఏర్పాటు చేయడంతో వెంచర్ అవతలవైపు పొలాలు ఉన్న రైతులకు రోడ్డు సౌకర్యం లేక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు మా పొలాల వద్దకు ఏర్పాటు చేసి మమ్మల్ని ఆదుకోవాలని ఆగ్రహించిన రైతులు నేడు వెంచర్ గేటు ముందు రోడ్డుపై బైఠాయించి ధర్నా రాస్తారోకో చేపట్టారు, ఆర్డిఓ వచ్చి మాకు న్యాయం చేసే వరకు రోడ్డుపై నుండి లేసేది లేదంటూ భీష్మించుకుని కూర్చున్నారు, రెండుసార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించలేదని అధికారులు వచ్చి న్యాయం చేసే వరకు లేసేది లేదని, లేకపోతే ఆత్మహత్యలే శరణ్యమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, విషయం తెలుసుకున్న తహసిల్దార్ గ్రేసీ బాయ్ ఎస్సై సృజన లు సంఘటన స్థలానికి చేరుకొని రైతులను సముదాయించారు వెంచర్ యజమానితో మాట్లాడి రైతులు పొలాల వద్దకు వెళ్లి పనులు చేసుకునేందుకు గేటు ఓపెన్ చేసి పెడతామని గేటుకు సంబంధించిన తాళం చేతులు రైతులకు ఇప్పించడంతో ఆందోళన విరమింప చేశారు, ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గతంలో రెండు సార్లు ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని వెంచర్ ఏర్పాటు చేసేందుకు ఎలాంటి అనుమతులు లేవని తమ పొలాల వద్దకు వెళ్లేందుకు రోడ్డు వదిలీ మమ్మల్ని ఆదుకోవాలని అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని అధికారులు స్పందించి మాకు న్యాయం చేయకపోతే వెంచర్ గేటు ముందు ఆత్మహత్య చేసుకుంటామని వారు అన్నారు. తహసిల్దార్ గ్రేసీ బాయ్ మాట్లాడుతూ వెంచర్ యజమాని తనకు సంబంధించిన భూమిని కాపాడుకునేందుకు ప్రహరీ గోడ ఏర్పాటు చేసి గేటు బిగించడం జరిగిందని వెంచర్ వెనకాల ఉన్న రైతులకు ఇబ్బంది అయితుందన్న విషయాన్ని తెలుసుకొని యజమానితో మాట్లాడి రైతుల సమస్య పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గ్రేసీ బాయ్, ఎస్ఐ సృజన, స్థానిక సర్పంచ్ సంతోష్, పంచాయతీ కార్యదర్శులు మౌనిక, ఆర్ ఐ మేఘన, జిపిఓ వైష్ణవి, తో పాటు రైతులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

# అల్వాల్ నూతన డిప్యూటీ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 29 మన వార్త:**అల్వాల్ సర్కిల్‌కు నూతనంగా నియమితులైన డిప్యూటీ కమిషనర్ పోలె బోయిన భోగేశ్వరులుని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డోలి రమేష్, వీణ, శోభన్, యాదగిరి గౌడ్, గిరి, సందీప్, సాజిద్, అరుణ్, రాజు తదితరులు ఉన్నారు.సందర్భంగా అల్వాల్ డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న పలు ముఖ్య సమస్యలపై డిప్యూటీ కమిషనర్‌కు వ్రాతపూర్వకంగా వినతిపత్రం సమర్పించారు. ముఖ్యంగా ధోబీ ఘాట్‌లో ఉన్న బోర్‌వెల్ మరమ్మతులు చేపట్టడం, బండాబస్తీలో శిథిలావస్థకు చేరుకున్న నీటి ట్యాంక్‌ను కూల్చివేయడం, పరిసర ప్రాంతాల్లోని రెండు చెరువుల్లో హైసింథ్ (జలకలుపు) తొలగింపు పనులు చేపట్టడం వంటి అంశాలను ప్రస్తావించారు.నిఅలాగే డివిజన్‌లో పెరుగుతున్న దోమల బెడదపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, లొయోలా కాలేజ్ నుంచి సూచిత్ర సర్కిల్ వరకు పనిచేయని వీధి దీపాలను వెంటనే మరమ్మతు చేయాలని కోరారు.డిప్యూటీ కమిషనర్ భోగేశ్వరులు స్పందిస్తూ, ప్రజా సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని సంబంధిత శాఖల ద్వారా త్వరితగతిన పరిష్కార చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజల సౌకర్యార్థం సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు.

## అల్వాల్‌లో పెండింగ్ మురుగు, తాగునీటి పైపులైన్ పనులపై హెచ్ఎమ్ డబ్ల్యూ ఎస్ ఎస్ బి,జిఎం ను కలిసిన కార్పొరేటర్



**-కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి...**

**అల్వాల్, మన వార్త:**అల్వాల్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న మురుగు మరియు తాగునీటి పైపులైన్ పనుల అంశంపై కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ బి)జనరల్ మేనేజర్ సునీల్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.నిఈ భేటీలో యాదగిరి గౌడ్,సాజిద్, పాల్గొన్నారు. అల్వాల్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ మురుగు మరియు తాగునీటి పైపులైన్‌లు ఏర్పాటు కాకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని జిఎం. సునీల్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు వ్రాతపూర్వక వినతిపత్రం సమర్పించారు.నిప్రధానంగా కొత్తగా అభివృద్ధి చెందుతున్న కాలనీలు, జనసాంద్రత అధికంగా ఉన్న ప్రాంతాల్లో మౌలిక వసతుల కొరత వల్ల పరిశుభ్రత సమస్యలు తలెత్తుతున్నాయని కార్పొరేటర్ వివరించారు. తక్షణమే సర్వే నిర్వహించి, పెండింగ్ పనులను దశలవారీగా పూర్తి చేయాలని కోరారు.నిదీనికి స్పందించిన హెచ్ఎంస్సిబి జిఎం. సునీల్ సమస్యలను పరిశీలించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అల్వాల్ ప్రాంతంలో మురుగు, తాగునీటి సౌకర్యాల మెరుగుదలకు కృషి చేస్తామని తెలిపారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేద్దాం....



**-సర్పంచ్ ఆకుల సుజాత మల్లేశం గౌడ్...**

**నార్సింగి డిసెంబర్ 29 ( మన వార్త ప్రతినిధి )** నార్సింగ్ మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆకుల సుజాత మల్లేశం గౌడ్ అధ్యక్షతన పాలకవర్గ సభ్యులతో సమావేశం నిర్వహించారు, గ్రామ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పనులు త్వరగా పూర్తి అయ్యేలా అధికారులు సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు, అంగన్వాడి భవనం మరియు వివి భవనం నిర్మాణానికి పాలకవర్గ సభ్యులు తీర్మానం చేశారు,ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ పారదర్శకంగా పాలన కొనసాగిస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత మల్లేశం గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అంజిరెడ్డి తో పాటు పాలకవర్గ సభ్యులు, పాల్గొన్నారు.

# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి



**రాజన్న సిరిసిల్ల, మన వార్త డిసెంబర్ – 29** ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మొత్తం దరఖాస్తులు 146 వచ్చాయి.రెవెన్యూ శాఖకు సంబంధించి 69, జిల్లా పంచాయతీ అధికారి, గృహ నిర్మాణ శాఖకు 13 చొప్పున, ఉపాధి కల్పన అధికారికి 9, ఎండీ సెస్ 8, జిల్లా సంక్షేమ శాఖ అధికారి, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 4 చొప్పున, జీజీహెచ్ సూపరింటెండెంట్, డీసీఎస్ఓ డీఈఓ, నీటి పారుదల శాఖకు 2 చొప్పున,సీపీఓ, డీఏఓ, ఈఈ పీఆర్, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, ఎంపీడీఓ ముస్తాబాద్, వేములవాడ, ఎల్లారెడ్డిపేట, డీఆర్డీఓ, డీఎస్ సీడీఓ, డీటీఓ, డీవైఎస్ఓ, లీడ్ బ్యాంక్ మేనేజర్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఎస్పీ, జడ్పీ ఆఫీస్, ఎస్డీసీకి ఒకటి చొప్పున వచ్చాయి.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# పంటల సాగుకు సరిపడా యూరియా నిలువలు

## జిల్లాలో ఎరువుల కొరత లేదు



**-రైతులు ఆందోళన చెందవద్దు...**

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్....**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త డిసెంబర్ - 29** జిల్లాలో ఆయా పంటల సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో వెల్లడించారు. యూరియా విషయమై రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ఎరువులను రైతుల పంటల సాగు విస్తీర్ణానికి అనుగుణంగా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు.వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎరువులు పక్కదారి పట్టకుండా.. ఇతర అవసరాలకు వాడకుండా చూడాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా అందుబాటులో ఉందని సూచించారు. కనీస సదుపాయాలు కల్పించాలని తెలిపారు.జిల్లాలో యాసంగి సాగు కోసం మొత్తం 21 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా, ఇప్పటి దాకా 10 వేల 991 మెట్రిక్ టన్నులు పంపిణీ చేశామని వెల్లడించారు. మిగతా కావాల్సిన ఎరువులు కూడా పంపిణీ చేస్తామని తెలిపారు.ప్రైవేట్ డీలర్లు 223, పీసీసీఎస్ షాపులు 54, డీసీఎంఎస్ 16, ఏఆర్ ఎస్ కే 13 ఎరువుల షాపులు ఉన్నాయని వెల్లడించారు. అన్ని షాప్ లలో రోజూ ఉదయం ఆరు గంటల నుంచి విక్రయాలు మొదలు పెట్టాలని, ఎరువుల విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

# బంధువులను కమిషన్ ఏజెంట్ గా నియమించుకొని ఘరానా మోసం

**-అధిక వడ్డీకి ఆశచూసి నమ్మించి మోసం చేసిన వ్యక్తి...**

**-విద్యుత్ ఏ ఈ మూలుగురి సురేష్...**

**బెజ్జంకి, డిసెంబర్ 29(మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని బేగంపేట గ్రామంలోనీ గ్రామ ప్రజలు కరీంనగర్ జిల్లాకేంద్రంలోని సప్తగిరి కాలనిలో నివాసం ఉంటూ ప్రభుత్వ విద్యుత్ శాఖలో ఏఈ గా ఉద్యోగం చేస్తున్న మూలుగురి సురేష్ తండ్రి కనుకయ్య బేగంపేటలో ఇద్దరు సమీప బంధువులను ఏజెంట్లుగా నియమించుకొని అమాయక ప్రజలను మోసం చేసి పారిపోయిన ప్రభుత్వ విద్యుత్ సంస్థ ఉద్యోగి మూలుగురి సురేష్ అమాయకమైన ప్రజలను ఎక్కువ వడ్డీ వస్తుందని మభ్యపెట్టి,ప్రతి నేల ఎక్కువ మొత్తంలో వడ్డీ వస్తుందని నమ్మించి సుమారు గ్రామంలోని ప్రజలందరూ వారి కుటుంబ సభ్యుల దగ్గర సుమరు 8 కోట్ల వరకు వసూలు చెసి పారిపోయాడు. గ్రామస్తులు చాలామంది అధిక వడ్డీ వస్తుందని,ఆశా చూపగ వారి యొక్క విలువైన బంగారు ఆభరణాలు, మహిళా మండల్ లో మహిళలు లోన్ తీసుకొని ఆశపడి, భూములు తాకట్టు పెట్టి చాలామంది గ్రామప్రజలు వారి నెంబర్ వారి యొక్క కుటుంబ సభ్యులు ఫోన్ చేసిన ఎలాంటి స్పందన లేకపోవడంతో సోమవారం రోజున సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆఫీస్ లో ఉద్యోగి కీ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ ప్రజలు మాట్లాడుతూ అధిక వడ్డీ ఇస్తానంటే నమ్మి మోసపోయామని, ప్రతిరోజు నిత్య ఒత్తిడి తట్టుకోలేక ప్రజల్లో తిరగలేక పూర్తి నిరాశతో కోడి నిత్యాయ స్థితిలో ఉండి జీవితాలపై విరక్తి చెందిన స్థితిలో ఉన్నామని బాధితులు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. పారిపోయిన వ్యక్తిని గుర్తించి డబ్బులు ఇప్పించి మా యొక్క కుటుంబాలను ప్రాణాపాయ స్థితి నుండి కాపాడాలని బాధితులు, గ్రామస్తులు పోలీసులను వేడుకుంటున్నారు.




# ప్రజావాణి సమస్యలను త్వరగా పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, డిసెంబర్ 29 (మన వార్త ప్రతినిధి):** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అర్జీదారాల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నెన్నెల మండలం మైలారం గ్రామానికి చెందిన దండ నాయకుల విజయలక్ష్మి తన భర్త చనిపోయారని, మరణ ధ్రువీకరణ పత్రం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం పారుపల్లి గ్రామానికి చెందిన భోగే రాజేశ్వరి తన భర్త మరణించినందున సంబంధిత కుటుంబ సభ్యుల ధృవపత్రాన్ని ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం మురిమడుగు గ్రామానికి చెందిన సంధ్యవేణి నడిపి రాజం తాను కొనుగోలు చేసిన భూమి నిషేధిత జాబితాలో ఉందని, తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జిల్లాలోని పోచంపాడు గ్రామస్తులు తమ గ్రామ శివారులోని హద్దుల సమస్యలు, విచారణ చేసి పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండల కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన మంద ఇసయ్య తనను, తన భార్యను ఇంటి నుండి వెళ్లగొట్టిన తన చిన్న కొడుకు, కోడలు వేధింపుల నుండి కాపాడి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని దొరగారిపల్లె ప్రాంతానికి చెందిన కొడిపే పోశవ్వ తనకు ఒంటరి మహిళ పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండల కేంద్రానికి చెందిన ఆడెపు రాయమల్లు తన స్వార్జిత ఆస్తిని తన కుమారులకు పంచి ఇచ్చానని, ప్రస్తుతం తన పోషణ పట్టించుకోవడం లేదని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రజాక్ పల్లి గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం...



**నిజాంపేట డిసెంబర్ 29ని( మన వార్త ప్రతినిధి)** నిజాంపేట మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామంలో సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కనకరాజు ఆధ్వర్యంలో నూతన పాలకవర్గ సభ్యులచే సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్నటువంటి నీటి సమస్య మహిళా భవనం ఏర్పాటు గ్రామంలో సీసీ కెమెరాలు పునరుద్ధరణ, విద్యుత్ దీపాల ఏర్పాటుకు సిసి రోడ్లపై ఉన్నటువంటి మట్టిని తొలగించి గ్రామ పరిశుభ్రత పరిచేందుకు చూడాలని వివిధ పనుల పరిష్కారం గురించి చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, ఉప సర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు కనకవ్వ, నవీన్ కుమార్, సంధ్య,చంద్రకళ, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉంది

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు...**

**మంచిర్యాల, డిసెంబర్ 29 (మన వార్త ప్రతినిధి):** రాష్ట్రంలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సభ్యసాచి గోష్, రాష్ట్ర వ్యవసాయ కార్యదర్శి కె సురేంద్రమోహన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వ్యవసాయ, సహకార, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని, కార్యచరణ ప్రకారం ప్రణాళికాబద్ధంగా రైతులకు పంపిణీ చేయాలని తెలిపారు. ఇందు కొరకు ప్రభుత్వం యూరియా యాప్ రూపొందించి రైతులకు అందుబాటులో ఉంచిందని, పైలట్ ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రంలోని పెద్దపల్లి, నల్గొండ, జనగామ, ఆదిలాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలను ఎంపిక చేసి మొదటగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయా జిల్లాలలో అమలవుతున్న యాప్ నిర్వహణపై జిల్లాల కలెక్టర్లు, అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని యాప్ పై రైతుల అభిప్రాయం తెలుసుకోవాలని సూచించారు. యూరియా పంపిణీ కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీడ, త్రాగునీరు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. యూరియా పంపిణీ పై ప్రత్యేక అధికారులను నియమించి యూరియా సరఫరాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. రైతుల సౌకర్యార్థం రాష్ట్రస్థాయిలో టోల్ ఫ్రీ నంబర్ 1800 599 5770 ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా స్థాయిలో హెల్ప్ లైన్ నంబర్ ఏర్పాటు చేయాలని, యూరియా పంపిణీ, రవాణాపై టాస్క్ ఫోర్స్ బృందాన్ని నియమించి, యూరియా తప్పు త్రోవ పట్టకుండా పర్యవేక్షించాలని తెలిపారు. యూరియా పంపిణీ సమయంలో పట్టాదారు పాసుపుస్తకం లో నమోదైన భూ విస్తీర్ణం ప్రకారం అవసరమైన యూరియా సంబంధిత రైతుకు అందించాలని, అవసరానికి మించి యూరియా పంపిణీ చేయవద్దని సూచించారు. వ్యవసాయ శాఖ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో యూరియా నిల్వలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, యూరియా యాప్ ద్వారా ఆన్ లైన్ మాత్రమే కాకుండా ఆఫ్ లైన్ లో పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇందుకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. యూరియా పంపిణీ కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ యూరియా పంపిణీ కేంద్రంలో బయట తప్పనిసరిగా కనీసం 3 కౌంటర్లు ఏర్పాటు చేయాలని, యూరియా బుకింగ్ మొబైల్ యాప్ 10 రోజులలో అమలు చేయడం జరుగుతుందని, యాప్ కు సంబంధించిన క్యూఆర్ కోడ్ ను ప్రతి యూరియా పంపిణీ కేంద్రంలో ప్రదర్శించాలని తెలిపారు. పంపిణీ కేంద్రంలో యూరియా పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని, యూరియా కొరకు వచ్చిన రైతు తిరిగి వెళ్ళకుండా నిబంధనల ప్రకారం పంపిణీ చేయాలని తెలిపారు. ప్రతి రోజు రైతులకు పంపిణీ చేసిన వివరాలతో పాటు మిగిలి ఉన్న నిల్వలను పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. యూరియా పంపిణీ కేంద్రాలలో ప్రతిరోజు ఉదయం 6 గంటలకు పంపిణీ ప్రక్రియ ప్రారంభించాలని, యూరియా పంపిణీ పై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలోని రైతులకు వ్యవసాయ సాగు కొరకు యూరియా పంపిణీ చేయాలని, టి - పాస్ లో వివరాలు స్పష్టంగా ఉండాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వకూడదని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ కలుపుకుని జిల్లాలో 362 దుకాణాల ద్వారా రైతులకు యూరియా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 3 వేల 534 మెట్రిక్ టన్నుల యూరియా ఉండగా ఇందులో సొసైటీలలో 404 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్ల వద్ద 763 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని తెలిపారు. మార్క్ ఫెడ్ బఫర్ 1 వేయి 832 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లాలో అవసరం ఉన్న ప్రాంతాలకు యూరియా పంపించడం జరుగుతుందని తెలిపారు. యాప్ ద్వారా యూరియా కొరకు నమోదు చేసుకున్న రైతులకు నిబంధనలకు లోబడి యూరియా పంపిణీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రపతి నిలయంలో కూచిపూడి కళా వైభవం

**-నృత్యానందా డాన్స్ అకాడమీ విద్యార్థుల నృత్య ప్రదర్శనకు ఘన ప్రశంసలు...**

**బొల్లారం డిసెంబర్ 29 మన వార్త:** బొల్లారం లోని రాష్ట్రపతి నిలయంలో నిర్వహించిన వారాంతపు కళా సంధ్య కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్రి నృత్యానందా డాన్స్ అకాడమీ విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. సంప్రదాయ భారతీయ నృత్యానికి ప్రతీకగా నిలిచే కూచిపూడి కళను చిన్నారులు అత్యంత లయబద్ధంగా, భావపూర్వకంగా ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నారు. నిఆహ్లాదకరమైన వాతావరణంలో వినసొంపైన సంగీతానికి తగినట్లుగా అడుగులు వేసిన విద్యార్థులు తమ ప్రతిభతో కనువిందు చేశారు. "ఏకదంతాయ వక్రతుండాయ" నృత్యంతో ప్రారంభమైన కార్యక్రమం భోషంబో, రామ చంద్రాయ జనక, గరుడ గమన, రామాయణ నాట్య రూపకాలు వంటి అంశాలతో కొనసాగి వీక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. నిచిన్నారుల నృత్య ప్రదర్శనకు ముగ్ధులైన అతిథులు విద్యార్థులను మెమెంటోలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నృత్యానందా డాన్స్ అకాడమీ నిర్వాహకురాలు ఉమా మహేశ్వరి మాట్లాడుతూ, కూచిపూడి నాట్యానికి ఉన్న ప్రత్యేకతను విద్యార్థులకు తెలియజేస్తూ, నాట్య కళ పట్ల ఆసక్తిని పెంపొందించడమే తన లక్ష్యమని తెలిపారు. ని8 ఏళ్ల వయస్సు గల చిన్నారుల నుంచి 18 సంవత్సరాల వరకు బాలికలకు అకాడమీలో ప్రత్యేక శ్రద్ధతో శిక్షణ అందిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. పాశ్చాత్య సంస్కృతి ప్రభావం పెరుగుతున్న నేటి తరుణంలో మన భారతీయ సంప్రదాయ నృత్య కళలను భావి తరాలకు పరిచయం చేయాలనే సంకల్పంతో కూచిపూడి కళను సజీవంగా నిలుపుతున్నారని ముఖ్య అతిథులు ప్రశంసించారు. నిఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజ్ఞ, మనస్విని, దేవన్షి, వరుణ, హంసిని, లాస్య, హర్షిక తదితర విద్యార్థులు తమ ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు పొందారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు నాట్య రూపంలో జీవం పోస్తున్న నృత్యానందా డాన్స్ అకాడమీ సేవలు అభినందనీయమని అతిథులు కొనియాడారు.




# ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన డాక్టర్ మోహన్ నాయక్...



**నిజాంపేట డిసెంబర్ 29ని( మన వార్త ప్రతినిధ)** నిజాంపేటనిమండల పరిధిలోని తిప్పనగుల్ల, షాకత్ పల్లి గ్రామలలో సోమవారం కాంగ్రెస్ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు ఉన్నటువంటి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని వారికి ఉచితంగా మందులను అందించారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ డాక్టర్ మోహన్ నాయక్,ఉచిత మెగా వైద్య శిబిరాలే కాకుండా నిరుపేద కుటుంబాల వారికి ఆర్థిక సహాయం అందిస్తూ వధువు వివాహాలకు పుస్తెమట్టెలను అందిస్తూ అండగా నిలుస్తున్న డాక్టర్ మోహన్ నాయక్ కు ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగినపల్లి మంజుల, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సోదరుని కలిసిన గౌడ కులస్తులు...



**నిజాంపేట డిసెంబర్ 29 ( మన వార్త ప్రతినిధి)** నిజాంపేట నిమండల కేంద్రానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, సోదరుడు కూన హరి గౌడ్, సోమవారం విచ్చేయడం జరిగింది. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జీడి. చిన్న అంజయ్య గౌడ్,తో పాటు జీడి నవీన్ గౌడ్,జీడి నరేష్ గౌడ్, జీడి చంద్రకాంత్ గౌడ్,లు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. గౌడ కులస్తుల అభ్యున్నతికి కృషి చేస్తామని తెలిపారు.

## డీవై సీఎంఓ ను మర్యాదపూర్వకంగా కలిసిన హెచ్ఎంఎస్ నూతన ఉపాధ్యక్షులు



**మందమర్రి, డిసెంబర్ 29 (మన వార్త ప్రతినిధి):** రామకృష్ణాపూర్ ఏరియా హాస్పటల్ డీవై సీఎంఓ మధు కుమార్ ను సోమవారం హెచ్ఎంఎస్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బెద్దల విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బెల్లంపల్లి రీజియన్ ఇంచార్జ్ వెల్ది సుదర్శన్, నాయకులు పుల్లూరి మహేష్, బిరుదుల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ప్రధాన కార్యదర్శి గా చేగుంట తోడుపునూరి రాజు



**చేగుంట డిసెంబర్ 29 ( మన వార్త ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గా, చేగుంట గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ మెంబర్, మెదక్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు తోడుపునూరి రాజు ఎన్నికైనారు. ఆదివారం నాడు హైదరాబాద్ లోని కెమిస్ట్ భవనం లో జరిగిన 33 జిల్లాల, 48000 ( నలభై ఎనిమిది వేయిల)మెడికల్ షాపులు గల తెలంగాణ రాష్ట్ర స్థాయి టిటిసిడిఏ ఎన్నికలు నిర్వహించింది. ఈ ఎన్నికలలో టిటిసిడిఏ అధ్యక్షులుగా కొత్తపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా తొడుపునూరి రాజు, కోశాధికారిగా పెండం కృష్ణ కుమార్ లు గెలుపొందారు. మెదక్ జిల్లా కు చెందిన కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు గెలుపొందడంతో, ఉమ్మడి మెదక్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీలోనే మహిళలకు అరుదైన గౌరవం





**కల్వకుర్తి. డిసెంబర్ 29 మన వార్తా ప్రతినిధి** పడకల్ సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి. తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన గ్రామ సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి ఉప సర్పంచ్ జీనుకుంట్ల రాఘవేందర్ ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ డోకూరి సునీత రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు అధిక ప్రాధాన్యాతఇస్తూ,మహిళలకు ఉచితబస్సుప్రయాణం,మహిళాసంఘాలకు వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాలకు పెట్రోల్ పంపులు మంజూరు, మహిళా సంఘాల వారికి ఆర్టిసి లో బస్సులు అద్దెకు పెట్ట లోన్లు ఇచ్చి ప్రోత్సహిస్తూ, ఇలాంటి మహోన్నత కార్యక్రమాల ద్వారా మహిళలను ప్రోత్సహిస్తుంది అని చెప్పినారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి, వార్డు సభ్యులు జోగు విజయకుమార్, జిల్లెల్ల సుహాసిని, లట్టుపల్లి వసంత, అబ్దుల్ వాజిద్, బరిగల రాధిక, బి చంద్రయ్య, జనిగే నరసింహ, చెవిటి విజయకుమార్, బుక్ కీపర్, గ్రామ మహిళలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను పరిశీలించిన ఏసీపీ రవి కుమార్



**మందమర్రి, డిసెంబర్ 29 (మన వార్త ప్రతినిధి):** పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను సోమవారం బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ రవి కుమార్ మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి పట్టణ ఎస్సై రాజశేఖర్ సూచించారు. వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలం కేటాయించాలన్నారు. ఆలయ అర్చకులు అనంతచార్యుల కుమారుడు శాస్త్రి తో పూజ కార్యక్రమాల వివరాలు, సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.

## మృతుడి కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం



**–ఉదరి శ్రీను యాదవ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థన...**

**డిసెంబర్ 29 (మన వార్త ప్రతినిధి):** కడ్తాల్ మండలం సలార్పూర్ గ్రామానికి చెందిన ఉదరి శ్రీను యాదవ్ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి ఉదరి శీను యాదవ్ కుటుంబ సభ్యులను పమర్శించారు. అనంతరం శీను యాదవ్ కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. సలార్పూర్ సర్పంచ్ ప్రియా రమేష్ 3000 రూపాయలు అందించారు కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువాలి పంతు ఉప సర్పంచ్ మహేశ్వరి కుమార్ వార్డు సభ్యులు జైపాల్ మల్లేష్ రాజేశ్వరి రమేష్ జిజాలి రాములు నాయకులు బాబా పాండు రాజేందర్ నరేష్ దాస్య రవికుమార్ దశరథ్ జంగయ్య శ్రీధర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చేగుంటలో అభివృద్ధి పనులకు శ్రీకారం చెప్పిన సర్పంచ్ స్రవంతి సతీష్...



**చేగుంట డిసెంబర్ 29 ( మన వార్త ప్రతినిధి)** చేగుంట గ్రామంలో సీఎంఆర్ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా కాలనీ లో రోడ్లు బాగాలేవని కాలనీ వాసులు సర్పంచ్ కు సూచించడంతో వెంటనే స్పందించిన సర్పంచ్ స్రవంతి సతీష్ కాలనీ వాసులు కోరిక మేరకు మొరం పోసి రోడ్లు బాగు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా సీఎంఆర్ కాలనీ వాసులు సర్పంచ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన గడువులోపు పనులను పూర్తి చేయాలి



**–జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్...**

**తాడ్వాయి డిసెంబర్ 29 మనవార్త** శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర ఆలయ అభివృద్ధి పనులను నిర్దేశించిన గడువులోపు పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. సోమవారం తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన గడువులోపు పనులను పూర్తి చేయాలని మూడు షిఫ్ట్ లలో పనులు చేయాలని జాతర సమీపిస్తున్న నేపథ్యంలో భక్తుల సంఖ్య పెరుగుతూ వస్తుందని , ఆలయం ఫ్లోరింగ్ పనులలో వేగం పెంచాలని, గద్దెల చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని, ప్రధాన ద్వారం వద్ద సహజసిద్ధంగా ఉండే విధంగా కంక వనం తో సుందరీకరణ పనులు చేయాలని , క్యూ లైన్స్ షెడ్ నిర్మాణాలు , సివిల్ వర్క్స్ నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఓ వీరస్వామి , పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్, తహసిల్దార్ సురేష్ బాబు, సంబంధిత గుత్తేదారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మందు బాబులకు అడ్డాగ మారిన గుగ్గిళ్ల గ్రామ పల్లె పకృతి వనం




**–అసాంఘిక కార్యకలాపాలకు నిలువెత్తు నిదర్శనం...**

**–అధికారుల పర్యవేక్షణ కరువు...**

**బెజ్జంకి,డిసెంబర్ 29(మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో పల్లె పకృతి వనం మందుబాబులకు అడ్డాగా మారిందని,గ్రామ ప్రజలు, యువకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ యొక్క మందు బాబుల వల్ల ఓపెన్ జిమ్ కీ పోలేకపోతున్నామని, మందుబాబుల వల్ల ఇబ్బందులు కలుగుతున్నామని,మందుబాబులు వాళ్లు తాగిన సీసాలు పగలగొట్టడం వల్ల ఒక ఇబ్బంది, ప్రభుత్వం నిషేధించిన ప్లాస్టిక్ కవర్ల వల్ల ఏదైన పశుగ్రాసాలు తింటే ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉందని రైతుల నుండి వినికిడి లభిస్తుందనీ,ఏదైనా పార్టీలు పండుగలు చేయాలంటేనే గుగ్గిళ్ల గ్రామ పకృతి వనం గుర్తుకొస్తుందని,అలాగే పల్లె ప్రకృతి వనంలో ఎక్కడ చూసిన చెట్లు ఎండిపోయి ఉండగా అధికారులు చూసి చూడనట్టు ఉండడం గమనార్హం..గుగ్గిళ్ల గ్రామపంచాయతీనీ అధికారులు ప్రతిరోజు



గ్రామానికి వచ్చి సందర్శిస్తారు, కానీ మరమ్మత్తు నోచుకోలేని పరిస్థితి నెలకొందని గ్రామ ప్రజలు,యువకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి,పల్లె ప్రకృతి వనం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు యువకులు గ్రామ పంచాయితీ అధికారులను, ప్రజలు వేడుకుంటున్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**–జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్లకార్డుతో నిరసన...**

**మంచిర్యాల, డిసెంబర్ 29 (మన వార్త ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, జాతీయ బీసీ హక్కుల పోరాట



సమితి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బీసీ ఫెడేషన్లకు పాలక మండల్లు ఏర్పాటు చేసి నిధులు విడుదల చేయాలని, నామినేటెడ్ పదవులలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేయాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగాల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో విడుదల చేయాలని, ఎంబీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని తెలిపారు. జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించాలని, సంచారక కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, కొత్తగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్లకు ఒక్కొక్క కార్పొరేషన్ కు రెండు వేల కోట్ల నిధులు విడుదల చేయాలని, ప్రభుత్వ టెండర్ లలో రిజర్వేషన్లు అమలు చేయాలని, పారిశ్రామికి రంగాల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, అత్యాచార నిరోధక చట్టాన్ని బీసీలకు సైతం వర్తింప చేయాలని అన్నారు. మంగళవారం నుండి జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో బీసీల డిమాండ్లపై చర్చ పెట్టి తమ డిమాండ్లను పరిష్కరించే దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజ్జలు వెంకటయ్య, శాఖపూరి భీమ్సేన్, ధర్మాజీ మల్లేష్, ఆరేందుల రాజేశం, కీర్తి బిక్షపతి, అంకం సతీష్, బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మంచర్ల సదానందం, కొట్టి నటేశ్వర్, రామగిరి రాజన్న చారి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ల అక్రమ అరెస్ట్ సరి కాదు

**–మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు సంజీవ రెడ్డి...**

**బెజ్జంకి, డిసెంబర్ 29(మన వార్త ప్రతినిధి)** తమకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ప్రశ్నించినందుకే




సర్పంచులను అరెస్టు చేయడం సరికాదని బెజ్జంకి మండల సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు చింతలపల్లి సంజీవరెడ్డి తీవ్రంగా ఖండించారు. గత రెండు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో మాజీ సర్పంచులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల అవసరాల కోసం చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు ఇప్పటికీ చెల్లించకపోవడం అన్యాయమన్నారు. నిపెండింగ్ బిల్లుల అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయాలనుకుంటే, అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నిస్తారనే అనుమానంతో ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్యగా అభివర్ణించారు. మాజీ ప్రజాప్రతినిధుల గొంతు నొక్కే ప్రయత్నాలు మానుకోవాలని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మాజీ సర్పంచులకు రావాల్సిన బిల్లులు విడుదల చేయకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని తెలిపారు.

## పాములపర్తి-విద్యానగర్ ఎంపీపీఎస్ పాఠశాల తరపున నూతన సర్పంచ్ కు ఘన సన్మానం



**-నూతనంగా ఎన్నికైన సర్పంచ్ భవాని, బాలకిషన్ కు ఘన సన్మానం...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 29, ( మన వార్త ప్రతినిధి )** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల్ గ్రామం పాములపర్తి నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్,భవాని-బాల కిషన్ ని ఉప సర్పంచ్ సుధాకర్, వార్డ్ సభ్యులను,ఎంపీపీఎస్ పాఠశాల పాములపర్తి-విద్యానగర్ కాలనీ తరపున హెచ్ఎం సంధ్యారాణి, ప్రత్యూష, అంగన్వాడీ టీచర్ జై బునిసా, గ్రామస్తులు తదితరులు సన్మానించి అభినందనలు తెలపడం జరిగింది.

## టిడబ్ల్యూజేఎఫ్ డివిజన్ అధ్యక్షుడిగా గుర్రపు శ్రీనివాస్ నియామకం

**-ప్రధాన కార్యదర్శిగా జనవేణి శ్రీనివాస్...**

**సిద్దిపేట జిల్లా డిసెంబర్ 29, ( మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ డివిజన్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ సభ్యుల సమావేశం సోమవారం హుస్నాబాద్ లోని,టిడబ్ల్యూజేఎఫ్ కార్యాలయములో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జాతీయ కార్యవర్గ సభ్యులు వరయోగుల మురళీధర్ స్వామి, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖుద్రత్ అలీ, ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా మహాసభలను విజయవంతం చేసిన ప్రతి సభ్యునికి కృతజ్ఞతలు తెలిపారు.



అనంతరం నూతన డివిజన్ కార్యకవర్గాన్ని ప్రకటించారు. డివిజన్ అధ్యక్షులుగా గుర్రపు శ్రీనివాస్,(వాయిస్ టుడే)ఉపాధ్యక్షులు పలుమారు సంతోష్ (ప్రజా వారధి), కొత్త పూర్ణచందర్, (రుద్ర న్యూస్), కోశాధికారిగా గాదగొని అఖిల్ (నినాదం),మీడియా కన్వీనర్ మార్క రాజు (నేటికేసరి), సహాయ కార్యదర్శిగా తౌట్ దిలీప్ కార్యవర్గ సభ్యులుగా బండి మధుసూదన్, పిన్నోజు సంజీవ్ గడిపే శేఖర్ కండే చక్రపాణి గూళ్ళ తిరుపతి లను ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డివిజన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ హుస్నాబాద్ డివిజన్లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అక్రిడేషన్ కార్డులు జర్నలిస్టుల సామాజిక భద్రత ఉద్యోగ భద్రత అందరం కలిసికట్టుగా సాధించుకునేందుకు పోరాడుదాం అని డివిజన్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి వివిధ హోదాల్లో నియమతులైన వారందరూ తెలియజేశారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన జాతీయ రాష్ట్ర జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలకు సహాయం..



**ఇల్లందకుంట, డిసెంబర్ 29, (మనవార్త ప్రతినిధి):** ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలో మిన్నెసోటా ఏరియా తెలంగాణ అసోసియేషన్ సౌజన్యంతో ప్రభుత్వ పాఠశాలకు 2 లక్షల వ్యయంతో విద్యార్థుల సౌకర్యార్థం బాత్రూమ్స్ ను నిర్మించారు. కటంగురి అంజలిదేవి, రెడ్డి,సర్పంచ్ శ్యామల కుమార్ మండల విద్యాధికారి రాములు నాయక్ లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని పాఠశాల అభివృద్ధి కోసం మరిన్ని కార్యక్రమాలకు మాట సహకారం అందిస్తుందని చెప్పారు. మాట అసోసియేషన్ సహకారంతో నిర్మించిన విద్యార్థుల బాత్రూమ్ పనులను ఎంతో శ్రద్ధతో దగ్గర ఉండి చేయించిన పాఠశాల ఉపాధ్యాయుడు జగదీశ్వర్, ప్రభాకర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ రామకృష్ణ లకు మా తరుపున ప్రత్యేక ధన్యవాలు అని తెలిపారు. విద్యార్థులు చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట అసోసియేషన్ ఉపాధ్యక్షులు కటంగూరి విక్రాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు బొమ్మెడి తిరుపతి, చింటూ,రాజయ్య, రేణుకుంట్ల రాములు, ఎజ్జు శ్రీను,కార్యదర్శి శ్రీనివాస్,గొట్టే శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపాలిటీ లో ఏసీబీ అధికారులు సోదాలు..

**-అనధికారిక నగదు పట్టివేత...**

**-రికార్డులు అస్తవ్యస్తం...**

**-అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఫోన్ సైజ్...**



**జమ్మికుంట, డిసెంబర్ 29( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు చేపట్టి డీజిల్ వినియోగంపై అవినీతి ఆరోపణలు. రికార్డులు అస్తవ్యస్తం,అనధికారికంగా వున్న రూ 41 117 పట్టుకున్నారు.నికరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని మున్సిపాలిటీలో నెలకొన్న అవినీతి ఆరోపణలపై ఏసీబీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిఎస్పి విజయ్ కుమార్ తో కూడిన 12 మంది సభ్యులు సోమవారం మున్సిపాలిటీలో సోదాలను నిర్వహించారు. సోదా నిర్వహణ సమయంలో ఇతరులను లోనికి అనుమతించకుండా తలుపులు మూసివేసి ఒక్కొక్కరిగా ఉద్యోగులతో విచారణ జరిపారు. దాదాపు ఎనిమిది గంటల పాటు విచారణ కొనసాగింది రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీలో రికార్డులు సరిగా లేవని, ఉద్యోగులకు సంబంధించిన అటెండెన్స్ వివరాలు పూర్తిగా నమోదు చేయకుండా వదిలివేసారని పేర్కొన్నారు. ఇన్ వార్డులో వచ్చిన ఫిర్యాదులు మరియు బయట ఉన్న ఫిర్యాదుల గురించి పట్టించుకోవడంలేదని వెల్లడించారు. మ్యూ టేషన్ వివరాలు సరిగా నమోదు చేయలేదని, బిల్డింగ్ సంబంధించిన పర్మిషన్లు అనుమతులు సరిగా లేవని తెలిపారు. అనధికారికంగా టౌన్ ప్లానింగ్ డిపార్ట్మెంట్లో 41 117 రూపాయలు దొరికాయని వాటికి సంబంధించిన వివరాలు కానీ బిల్లులు కానీ సంబంధిత ఉద్యోగులు వివరణ ఇవ్వలేదన్నారు. జెసిబి లెవెలింగ్ బ్లేడు కు ప్రతిరోజు రూ 5000 బిల్లును డ్రా చేస్తున్నారని దానికి సంబంధించిన వివరాలు సైతం చూపలేదని, అదేవిధంగా మున్సిపాలిటీలో ఉన్న ఇతర వెహికిల్ ల యొక్క వినియోగం వాటికి సంబంధించిన బిల్లులు అధికారికంగా లేవనన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగి సదానందం ఫోన్ పే లో కొన్ని డబ్బులు ఉన్నాయని వాటికి సంబంధించిన సమాధానం సరిగా లేకపోవడంతో ఆ ఫోను సీజ్ చేసినట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఉద్యోగుల సమాచారంతోపాటు వాహనాలకు సంబంధించిన రిపేరు బిల్లులు సరిగా లేవని తమ సోదాలో తెలుసాయన్నారు.రికార్డులు ప్రతిదీ ఒకటికి రెండుసార్లు పరిశీలించినట్లు చెప్పారు.నిపూర్తి రికార్డులను స్వాధీనం చేసుకొని వారం రోజుల్లో నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు.ఈ సోదరులలో ముగ్గురు సీఐలతో పాటు తొమ్మిది మంది సిబ్బంది పాల్గొన్నారు.

# శీతాకాల అసెంబ్లీ సమావేశం లో

## 42 శాతం బీసీల రిజర్వేషన్ల పై ప్రస్తావించాలి

**కరీంనగర్,డిసెంబర్ 29( మన వార్త ప్రతినిధి):** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల మొండి వైఖరి వీడానాడి ఇప్పటికైనా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి చట్టబద్ధత కల్పించి పురపోరు , ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి నాగుల కనకయ్య గౌడ్ దొగ్గలి శ్రీధర్ డిమాండ్ చేశారు. సోమవారం కరీంనగర్ జ్యోతి నగర్ లోనీ బీసీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యతిదిగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి నాగుల కనకయ్య గౌడ్ దొగ్గలి శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తారని ఆశిస్తే ప్రభుత్వం మాత్రం అసెంబ్లీ లో చర్చించి గవర్నర్తో ఆమోదం పొందిన తర్వాతే పురపోరు , ఎంపీటీసీ , జడ్పిటిసి ఎన్నికల్లోకి వెళ్లాలని అన్నారు.



గతంలోనే అసెంబ్లీ లో అన్ని పార్టీలు బీసీ బిల్లు కోసం మద్దతు తెలుపుతూ ఏకగ్రవంగా ఆమోదించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు బీసీ లకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ఎన్నికల డిక్లరేషన్ లో హామీ ఇచ్చి 2సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటి వరకు అమలు చేయలేదు. కానీ ప్రభుత్వం చేపట్టిన 2 సంవత్సరాల తర్వాత జిఓ 9 తీసుకువచ్చి గవర్నర్ కు మరియు రాష్ట్రపతి గార్లకు పంపించారు. దానినీ రద్దు చేసి జిఓ 46 తీసుకువచ్చి ఎన్నికలు నిర్వహించడం బీసీలకు నమ్మక ద్రోహం చేయడమే అని అన్నారు. బీసీలు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కావాలని ఎన్ని పోరాటాలు చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పట్టించుకోవడం లేదని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి చట్ట బద్దత కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంను దొగ్గలి శ్రీధర్ డిమాండ్ చేస్తున్నాం. అగ్రవర్ణ పేదలకు ఇచ్చే రిజర్వేషన్లకు అడ్డురాని సుప్రీం కోర్టు నిబంధన బీసీ లకు మాత్రం అడ్డు రావడం శోచనీయమని అన్నారు. గత పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ , బిజెపి పార్టీ అధికారంలోకి వస్తె స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసాకనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రగల్భాలు పల్కిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు మళ్ళీ పురపోరు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని చూస్తుంది. ఈ ఎన్నికలు మళ్ళీ అసెంబ్లీ లో చర్చించి పురపోరు , ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహిస్తా మానడం ప్రభుత్వంకు, ఉన్న బీసీ మంత్రులకు, పీసీసీ అధ్యక్షునికి బీసీల పట్ల ఉన్న చిత్త శుద్ధికి నిదర్శనం అని నాగుల కనకయ్య గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వాయుల రాజకుమార్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషి లక్ష్మి మానకొండూరు మండలం మహిళా అధ్యక్షురాలు వీరగోని వరలక్ష్మి , మానకొండూరు మండలం ప్రధాన కార్యదర్శి పూరెళ్ళ చంద్ర మౌళి గౌడ్ , యువజన సంఘం అధికార ప్రతినిధి పొన్నం ఆశిష్ గౌడ్ పురుషోత్తం , జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుంజపడుగు మహేందర్ , దోనికెన మహేష్ , బోనం రాజేశం తోపాటు బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి నృత్య పోటీల్లో ప్రసంగి డాన్స్ స్టూడియో, జమ్మికుంట ఘనవిజయం

**జమ్మికుంట, డిసెంబర్ 29( మన వార్త ప్రతినిధి):** మిలీనియం శ్రీనివాస్ డాన్స్ అకాడమీ 25 సంవత్సరాల పూర్తి సందర్భంగా కే ఎం ఎస్ డాన్స్ స్టూడియో మరియు శుభమస్తు ఈవెంట్స్ ఆధ్వర్యంలో కరీంనగర్లోని కళాభవన్లో డిసెంబర్ 28 తేదీల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి నృత్య పోటీల్లో జమ్మికుంటకు చెందిన ప్రసంగి డాన్స్ స్టూడియో అండ్ ఫిట్నెస్ సెంటర్ విద్యార్థులు అసాధారణ ప్రతిభను ప్రదర్శించి పలు బహుమతులు కైవసం చేసుకున్నారు.7 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల జూనియర్ విభాగంలో నిర్వహించిన ఫోక్ డాన్స్ మరియు వెస్టన్ డాన్స్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రతిభావంతుల మధ్య ప్రసంగి డాన్స్ స్టూడియో విద్యార్థులు ప్రత్యేక గుర్తింపు పొందడం విశేషం. ప్రకృతి □ జూనియర్ సోలో ఫోక్ డాన్స్ విభాగంలో ప్రథమ బహుమతినిరసగ్నా టీమ్ని(అవికా, సుధీక్ష, శ్రీనిధి, ప్రకృతి, లాస్య) □ జూనియర్ ఫోక్ గ్రూప్ డాన్స్ విభాగంలో ద్వితీయ బహుమతి,లాస్య □ జూనియర్ సోలో డాన్స్ విభాగంలో తృతీయ బహుమతి విద్యార్థుల నృత్య ప్రదర్శనల్లో లయ, భావవ్యక్తీకరణ,శరీర నియంత్రణ, వేదికపై ఆత్మవిశ్వాసం స్పష్టంగా కనిపించాయని న్యాయనిర్ణేతలు ప్రశంసించారు.ఈ విజయం ప్రసంగి డాన్స్ స్టూడియోకే కాకుండా జమ్మికుంట పట్టణానికి గర్వకారణంగా నిలిచింది.ఈ విజయాల వెనుక డాన్స్ మాస్టర్ల కృషి, శిక్షణ విధానం కీలకమని పలువురు అభిప్రాయపడ్డారు. చిన్న వయస్సు నుంచే విద్యార్థుల్లో నృత్యంపై ఆసక్తి, క్రమశిక్షణ, పోటీ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్న విధానం ప్రశంసనీయమని పేర్కొన్నారు.నిఈ కార్యక్రమానికి కాకతీయ రూరల్ డెవలప్మెంట్ అథారిటీ సుడా చైర్మన్ కొమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల నృత్య ప్రదర్శనలను తిలకించి మంత్రముగ్ధులయ్యారు. జమ్మికుంట నుంచి రాష్ట్రస్థాయికి ఎదిగిన ఈ ప్రతిభ భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ సత్తా చాటాలని ఆయన ఆకాంక్షిస్తూ విద్యార్థులు, మాస్టర్లను ప్రత్యేకంగా అభినందించారు.నిఅలాగే హైకోర్టు న్యాయవాది మరియు డాన్స్ మాస్టర్ కట్టా రమేష్, సినిమా కాస్టింగ్ డైరెక్టర్ రామకృష్ణ, న్యాయనిర్ణేత జూపాక ఉమా మహేశ్వర్ తదితరులు ప్రసంగి డాన్స్ స్టూడియో విద్యార్థులు మరియు శిక్షకులను అభినందిస్తూ, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ప్రసంగి డాన్స్ స్టూడియో అండ్ ఫిట్నెస్ సెంటర్ ప్రొప్రైటర్ ఎన్. శ్రీలత, డాన్స్ మాస్టర్లు ప్రసంగి మరియు కే. విశ్వరాజ్ విజేతలను అభినందించారు.ఈ సందర్భంగా ఎన్. శ్రీలత గారు మాట్లాడుతూ,ని“మన జమ్మికుంటలో ఉన్న ప్రసంగి డాన్స్ స్టూడియోకు జమ్మికుంటతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల చిన్న పిల్లలు, యువత, పెద్దవారు కూడా వచ్చి నృత్యాన్ని అభ్యసించాలి. నృత్యం ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జమ్మికుంట మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




# క్వింటాల్ పత్తి గరిష్ఠ ధర రూ 7,450..



**జమ్మికుంట, డిసెంబర్ 29( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తికి సోమవారంని రూ 7,450 పలికింది.39 వాహనాలలో 262 క్వింటాల విడి పత్తిని రైతులు అమ్మకానికి తీసుకువచ్చారు.నిమోడల్ ధర రూ 7,200, కనిష్ట ధర రూ. 7,000 లకు వ్యాపారస్తులు కొనుగోలు చేసినట్లు కార్యదర్శి రాజా తెలిపారు.

## వల్లంపట్లలో నూతన పాలకవర్గానికి మహిళా సంఘం సన్మానం..





**ఇల్లంతకుంట,డిసెంబర్ 29 (మన వార్త ప్రతినిధి);** ఇల్లంతకుంట మండలంలోని వల్లంపట్ల గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నేరెళ్ల విజయ్ గౌడ్,ఉప సర్పంచ్ కర్ల వంశి,వార్డు సభ్యులను సోమవారం గ్రామ గంగోత్రి వివో మహిళా సంఘ సభ్యులు శాలువాలతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.గ్రామ అభివృద్ధి,మహిళా సంక్షేమానికి పాలకవర్గం ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఈ సందర్భంగా మహిళా సంఘం నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో వివో అధ్యక్షురాలు కట్ట సౌమ్య,సి.ఏ.బంగారి అంజలి,అరుణ,అంజలి,పంచాయతీ కార్యదర్శి తిరుపతి,మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నష్టాలతోనే ముగిసిన దేశీయ సూచీలు





**ముంబై** దేశీయ షేర్ మార్కెట్‌లో సోమవారం ఆరంభంలో కనిపించిన లాభాలు మధ్యాహ్నం తర్వాత ఆవిరైపోయాయి. విదేశీ మదుపర్ల అమ్మకాలు, ముడి చమురు ధరల పెరుగుదల, సంవత్సరాంతం కావడంతో పెట్టుబడిదారుల అప్రమత్త వైఖరి కలిసి మార్కెట్‌పై భారంగా మారాయి. అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు కూడా దేశీయ సూచీలను వెనక్కి లాగాయి. దీంతో రోజు చివరికి ప్రధాన సూచీలు నష్టాలతోనే ముగిశాయి.నిగత సెషన్ ముగింపు స్థాయితో పోలిస్తే ఉదయం దాదాపు మార్పు లేకుండా మొదలైన ప్రధాన సూచీ, మధ్యాహ్నం వరకు లాభాల్లోనే కదలాడింది. ఒక దశలో 250 పాయింట్లకు పైగా లాభపడి రోజులో గరిష్ట స్థాయిని తాకింది. అయితే మధ్యాహ్నం తర్వాత అమ్మకాలు ఊపందుకోవడంతో మార్కెట్ దిశ మారింది. చివరకు ప్రధాన సూచీ 345 పాయింట్లు నష్టపోయి 84,695 వద్ద ముగిసింది. మరో ప్రధాన సూచీ కూడా ఇదే బాటలో సాగి 100 పాయింట్లు కోల్పోయి 25,942 వద్ద స్థిరపడింది. దీంతో మళ్లీ 26,000 దిగువకు జారింది.నివిదేశీ మదుపర్లు గత సెషన్‌లో రూ.317 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. సంవత్సరాంతం కావడంతో కొత్త పెట్టుబడులపై మదుపర్లు వెనకడుగు వేశారు. ఇదే సమయంలో ముడి చమురు ధరలు పెరగడం మార్కెట్ భావోద్వేగాలను మరింత దెబ్బతీసింది.నికొన్ని నిర్మాణ, ఉక్కు, వినియోగ వస్తువుల రంగాలకు చెందిన షేర్లు లాభాల్లో నిలిచినా, రైల్వే, సాంకేతిక, గనుల రంగాలకు చెందిన షేర్లు నష్టాలను చవిచూశాయి. బ్యాంకింగ్ రంగ సూచీ స్వల్ప నష్టంతో ముగియగా, మధ్య తరహా షేర్ల సూచీ భారీగా పడిపోయింది. రూపాయి మారకం విలువ కూడా డాలర్‌తో పోలిస్తే స్వల్పంగా బలహీనపడింది.నిమొత్తంగా చూస్తే, ఆరంభంలో ఆశ చూపించిన మార్కెట్ చివరకు అమ్మకాల ఒత్తిడికి తలొగ్గి నష్టాలతో ముగియడం పెట్టుబడిదారుల్లో నిరాశను కలిగించింది.

# రూ.15000 లోపు ధరలో ఆకట్టుకునే స్మార్ట్‌ఫోన్లు ఇవే



**హైదరాబాద్** తక్కువ బడ్జెట్‌లో కొత్త స్మార్ట్‌ఫోన్ కొనాలని భావించే వారికి ప్రస్తుతం మార్కెట్‌లో మంచి ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. రూ.15000 లోపు ధరలోనే వేగవంతమైన ఐదో తరం నెట్‌వర్క్ సదుపాయం, శక్తివంతమైన ప్రాసెసర్, మెరుగైన కెమెరా, పెద్ద బ్యాటరీ వంటి ఫీచర్లతో ఫోన్లు లభిస్తున్నాయి. యువత, విద్యార్థులు, మొదటిసారి స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేసే వారికి ఈ ధర శ్రేణి బాగా ఉపయోగపడుతోంది.నిఈ విభాగంలో రెడ్మి 15సి ఐదో తరం, వివో టి4ఎక్స్ ఐదో తరం, ఒప్పో కె13ఎక్స్ ఐదో తరం, శాంసంగ్ గెలాక్సీ ఎం17 ఐదో తరం, రియల్మి పి3ఎక్స్ ఐదో తరం, ఐకూ జెడ్10ఎక్స్ ఐదో తరం, పోకో ఎం7 ప్లస్ వంటి మోడళ్లు వినియోగదారుల నుంచి మంచి స్పందన పొందుతున్నాయి. ఇవన్నీ రోజువారీ వినియోగంతో పాటు గేమింగ్, వీడియోలు చూడటం, అనేక యాప్‌లను ఒకేసారి ఉపయోగించే పనులకు అనుకూలంగా రూపొందించబడ్డాయి.నిఈ ఫోన్లలో కొన్ని అధిక రిఫ్రెష్ రేట్ డిస్‌ప్లే, వేగవంతమైన ఛార్జింగ్ సదుపాయం, పవర్‌ను ఆదా చేసే చిప్‌సెట్లతో వస్తున్నాయి. ఫోటోగ్రఫీపై ఆసక్తి ఉన్నవారికి కూడా ఈ ధరలోనే మెరుగైన కెమెరా పనితీరు లభిస్తోంది. పెద్ద బ్యాటరీల కారణంగా ఒకసారి ఛార్జ్ చేస్తే ఎక్కువసేపు ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది.నిబ్యాంకు ఆఫర్లు, మార్పిడి డీల్స్, ఆన్‌లైన్ అమ్మకాల సమయంలో ఈ ఫోన్ల ధరలు ఇంకా తగ్గే అవకాశం ఉంది. కాబట్టి కొనుగోలు ముందు ఫీచర్లు, ధరలు, వినియోగదారుల అభిప్రాయాలను పరిశీలించి తమ అవసరాలకు సరిపోయే ఫోన్‌ను ఎంపిక చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ఐటీ రంగంలో ఉద్యోగ సంక్షోభం..



**హైదరాబాద్** ప్రపంచవ్యాప్తంగా సమాచార సాంకేతిక రంగంలో అనిశ్చితి కొనసాగుతోంది. కృత్రిమ మేధ ప్రవేశం, దేశాల మధ్య నెలకొన్న ఆర్థిక-రాజకీయ అస్థిరతల నేపథ్యంలో ఈ రంగం తీవ్రమైన ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. చిన్న సంస్థల నుంచి పెద్ద దిగ్గజాల వరకు తమ కార్యకలాపాల్లో ఆటోమేషన్‌ను పెంచుతూ మానవ వనరులను క్రమంగా తగ్గించుకుంటున్నాయి. దీని ప్రభావంతో వేలాది మంది ఉద్యోగులు తమ ఉపాధిని కోల్పోయి, వారి కుటుంబాలపై కూడా ఆర్థిక ఒత్తిడి పెరుగుతోంది.నిఓ అధ్యయనం ప్రకారం ఈ ఏడాది ఒక్కటే ప్రపంచవ్యాప్తంగా ఐదువందలకు పైగా సాంకేతిక సంస్థలు కలిపి లక్ష ఇరవై రెండు వేల మందికిపైగా ఉద్యోగులను తొలగించాయి. వ్యయ నియంత్రణ, లాభాల పరిరక్షణ పేరుతో ఈ చర్యలు చేపట్టినట్లు సమాచారం. భారతదేశానికి చెందిన సంస్థలతో పాటు అంతర్జాతీయ సంస్థలు కూడా ఇదే బాటలో నడుస్తున్నాయి.నిఈ నేపథ్యంలో ఈ-వాణిజ్య దిగ్గజం అమెజాన్ అక్టోబర్ నెలలోనే దాదాపు పద్నాలుగు వేల మందిని ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించింది. సంస్థ చరిత్రలో ఇదే అతిపెద్ద కొలువుల కోతగా నిలిచింది. క్లౌడ్ సేవలు, పరికరాల విభాగం, చిల్లర వ్యాపారం, ప్రకటనలు, కిరాణా విభాగాల్లోని ఉద్యోగులు ఈ నిర్ణయంతో ప్రభావితమయ్యారు.నిసాఫ్ట్‌వేర్ రంగంలోని మరో పెద్ద సంస్థ మైక్రోసాఫ్ట్ కూడా ఖర్చుల నియంత్రణలో భాగంగా ఈ ఏడాది పదిహేను వేల మందికిపైగా ఉద్యోగులను తొలగించింది. ముఖ్యంగా జులై నెలలోనే తొమ్మిది వేల మంది తమ ఉద్యోగాలు కోల్పోయారు. సంస్థలో పునర్వ్యవస్థీకరణ చర్యలు ఇంకా కొనసాగుతున్నట్లు సమాచారం.నిభారతదేశానికి చెందిన అతిపెద్ద సమాచార సాంకేతిక సంస్థ టీసీఎస్ కూడా ఈ వరుసలో చేరింది. సంస్థలోని మొత్తం ఉద్యోగుల్లో సుమారు రెండు శాతానికి సమానమైన పన్నెండు వేల మందిని తొలగించింది. ఈ ప్రకటన దేశీయ ఐటీ రంగాన్ని ఆశ్చర్యానికి గురిచేసింది. కృత్రిమ మేధ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సిబ్బంది అవసరం తగ్గిందని సంస్థ వర్గాలు పేర్కొన్నాయి.నిచిప్ తయారీ రంగంలో పేరుగాంచిన ఇంటెల్ సంస్థ కూడా ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ ఏడాది కొత్త కార్యనిర్వాహక అధికారి బాధ్యతలు చేపట్టిన తర్వాత సంస్థలో పెద్ద ఎత్తున పునర్వ్యవస్థీకరణ ప్రారంభమైంది. దానిలో భాగంగా ఉద్యోగుల సంఖ్యను గణనీయంగా తగ్గించాలని నిర్ణయించింది. గత ఏడాది చివరికి లక్షకు పైగా ఉన్న ఉద్యోగులను ఈ ఏడాది చివరికి డెబ్బై ఐదు వేల వరకు పరిమితం చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది.నిఇవే కాకుండా సేల్స్‌ఫోర్స్ సంస్థ నాలుగు వేల మంది కస్టమర్ సేవల సిబ్బందిని తొలగించినట్లు వెల్లడించింది. కృత్రిమ మేధ ద్వారానే అనేక పనులు సాగుతున్నాయని సంస్థ అధిపతి పేర్కొన్నారు. వ్యక్తిగత కంప్యూటర్ల తయారీ సంస్థ హెచ్‌పీ కూడా సుమారు ఆరు వేల మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించింది. అలాగే యాపిల్, మెటా, గూగుల్, వెరిజోన్, సీమెన్స్ వంటి సంస్థలు కూడా భారీగా కొలువుల కోతలు చేపట్టాయి.నిమొత్తంగా చూస్తే 2025 సంవత్సరం సమాచార సాంకేతిక రంగ ఉద్యోగులకు కఠిన కాలంగా మారింది. ఆటోమేషన్, కృత్రిమ మేధ విస్తరణతో భవిష్యత్తులోనూ ఇలాంటి పరిస్థితులు కొనసాగవచ్చన్న ఆందోళన ఉద్యోగ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# కేవలం 91 రూపాయల రీఛార్జ్‌తో 28 రోజుల చెల్లుబాటు..




**హైదరాబాద్** తక్కువ ఖర్చుతో ఎక్కువ రోజుల చెల్లుబాటు కోరుకునే వినియోగదారులకు జియో ఓ ప్రత్యేక రీఛార్జ్ ఎంపికను అందిస్తోంది. కేవలం 91 రూపాయలతో 28 రోజుల పాటు సేవలు పొందే అవకాశం ఈ పథకం ద్వారా లభిస్తోంది. ఈ రీఛార్జ్‌లో డేటా, వాయిస్ కాలింగ్, సందేశాల సదుపాయాలు ఉన్నాయి.నిఈ పథకం కింద మొత్తం 3 గిగాబైట్ల డేటా లభిస్తుంది. ఇందులో రోజుకు 100 మెగాబైట్ల చొప్పున డేటా ఇవ్వడంతో పాటు అదనంగా 200 మెగాబైట్ల డేటాను అందిస్తున్నారు. మొత్తం చెల్లుబాటు కాలంలో వినియోగదారులు 2.8 గిగాబైట్ల డేటాతో పాటు అదనపు డేటాను ఉపయోగించుకోవచ్చు. డేటా పరిమితి పూర్తయ్యాక వేగం తగ్గినా ఇంటర్నెట్ వినియోగం కొనసాగుతుంది.నిఅలాగే 28 రోజుల పాటు అన్ని నెట్‌వర్క్‌లకు పరిమితి లేని వాయిస్ కాలింగ్ సదుపాయం ఉంది. మొత్తం చెల్లుబాటు కాలానికి 50 సందేశాలను కూడా పంపుకోవచ్చు. అయితే ఈ పథకం అందరికీ అందుబాటులో లేదని గమనించాలి. ఇది ప్రత్యేకంగా జియోఫోన్ వినియోగదారుల కోసం మాత్రమే రూపొందించబడింది. సాధారణ జియో వినియోగదారులు ఈ రీఛార్జ్‌ను ఉపయోగించుకోలేరు.నిజియోఫోన్ వినియోగదారులకు తక్కువ ధరలో ఎక్కువ రోజుల సేవలు అందించే ఈ రీఛార్జ్ మంచి ఎంపికగా మారింది. తక్కువ వినియోగం ఉన్నవారికి, కాలింగ్ అవసరాలు ఎక్కువగా ఉండే వారికి ఈ పథకం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని టెలికాం నిపుణులు చెబుతున్నారు.

# ఆందోళన కలిగిస్తున్న అవతార్ 3 వసూళ్లు..



**హైదరాబాద్** ప్రపంచ సినీ చరిత్రలో సంచలనం సృష్టించిన అవతార్ ఫ్రాంచైజీ భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొంది. జేమ్స్ కామెరాన్ దర్శకత్వంలో 2009లో విడుదలైన అవతార్ చిత్రం పండోరా గ్రహం, అక్కడి జీవజాలం, సంస్కృతితో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఆ విజయానికి కొనసాగింపుగా 2022లో వచ్చిన రెండో భాగం కూడా భారీ వసూళ్లతో బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. అయితే తాజాగా డిసెంబర్ 5న భారీ అంచనాల మధ్య విడుదలైన అవతార్ 3 ఫైర్ అండ్ ఆష్ మాత్రం ఆశించిన స్థాయిలో వసూళ్లు సాధించలేకపోయింది.ని ప్రపంచవ్యాప్తంగా మూడో భాగం ప్రదర్శనకు మిక్స్‌డ్ స్పందన రావడంతో వసూళు నెమ్మదించాయి. ఈ పరిస్థితి అవతార్ సిరీస్ భవిష్యత్తుపై ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే ప్రకటించిన అవతార్ 4, అవతార్ 5 సినిమాలపై కూడా సందేహాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో జేమ్స్ కామెరాన్ చేసిన వ్యాఖ్యలు హాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారాయి.ని ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో కామెరాన్ మాట్లాడుతూ ఏ ఫ్రాంచైజీ అయినా కొనసాగాలంటే వాణిజ్య విజయం తప్పనిసరిఅని స్పష్టం చేశారు. అవతార్ 3 సరైన ఫలితం ఇవ్వకపోతే మిగతా భాగాలను తెరకెక్కించే అంశాన్ని పునఃపరిశీలించాల్సి వస్తుందని ఆయన అన్నారు. వ్యాపార పరమైన లెక్కలే ఫ్రాంచైజీ భవిష్యత్తును నిర్ణయిస్తాయని, ప్రస్తుతం పరిస్థితులు అనుకూలంగా లేవని పేర్కొన్నారు. త్వరలో ప్రెస్ సమావేశం ఏర్పాటు చేసి అవతార్ సిరీస్‌పై తుది నిర్ణయం ప్రకటిస్తామని తెలిపారు.ని అవతార్ ప్రపంచంలో ఇంకా చెప్పాల్సిన కథ చాలా ఉందని, కొత్త పాత్రలు, కొత్త కోణాలు ప్రేక్షకుల ముందుకు తేవాలన్న ఆశ తనకు ఉందని కామెరాన్ చెప్పారు. ఇప్పటివరకు వాడినదానికంటే ఆధునిక సాంకేతికతను ఉపయోగించినప్పటికీ, భారీ బడ్జెట్ అవసరం అవుతుందని, వసూళ్లు తగ్గితే ప్రాజెక్టులు ముందుకు సాగడం కష్టమని స్పష్టం చేశారు. ప్రపంచ పరిస్థితులు, సినిమా వ్యాపార లెక్కలు మారిపోయాయని, ఈ సంవత్సరం అవతార్ టీమ్‌కు ఆశించిన స్థాయిలో కలిసి రాలేదని ఆయన వ్యాఖ్యానించారు.ని ఈ పరిణామాలతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవతార్ అభిమానుల్లో నిరాశ నెలకొంది. ఒకప్పుడు ప్రపంచ బాక్సాఫీస్‌ను శాసించిన ఈ ఫ్రాంచైజీకి అవతార్ 3 ఫలితం పెద్ద షాక్‌గా మారింది. ఇప్పుడు జేమ్స్ కామెరాన్ నిర్వహించబోయే ప్రెస్ సమావేశంలో అవతార్ 4, 5పై ఎలాంటి నిర్ణయం వెలువడుతుందోనని సినీ ప్రపంచం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది.

# ట్రెండింగ్ రీల్‌తో పెళ్లి తేదీ ప్రకటించిన అల్లు శిరీష్





**హైదరాబాద్** అల్లువారి ఇంట త్వరలో పెళ్లి బాజాలు మోగనున్నాయి. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ చిన్న కుమారుడు, హీరో అల్లు అర్జున్ తమ్ముడు అల్లు శిరీష్ వివాహబంధంలోకి అడుగుపెట్టబోతున్నారు. తన ప్రియురాలు నయనికతో ఇప్పటికే నిశ్చితార్థం పూర్తి చేసుకున్న ఆయన, ఇప్పుడు పెళ్లి తేదీని కూడా అధికారికంగా ప్రకటించారు. వచ్చే ఏడాది మార్చి 6న వివాహం జరగనున్నట్లు అల్లు శిరీష్ వెల్లడించారు.ని ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా ఓ ఆసక్తికర రీల్ ద్వారా ప్రకటించారు. ప్రస్తుతం ట్రెండ్ అవుతున్న పాటకు అల్లు అర్హ, అల్లు అయాన్‌లతో కలిసి రీల్ చేస్తూ పెళ్లి తేదీని చెప్పారు. వీడియోలో పిల్లలు 'బాబాయ్ పెళ్లి ఎప్పుడు' అని అడగగా, శిరీష్ 'మార్చి 6, 2026' అని సమాధానం ఇచ్చారు. అనంతరం 'సంగీత్ ఎప్పుడు' అని ప్రశ్నించగా, 'మనం దక్షిణాదివాళ్లం, అలాంటివి చేసుకోం' అంటూ సరదాగా స్పందించారు. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతూ అభిమానుల నుంచి శుభాకాంక్షల వర్షం కురిపిస్తోంది.ని అల్లు శిరీష్, నయనికలది ప్రేమ వివాహం. హీరో నితిన్ భార్య ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో మొదలైన పరిచయం క్రమంగా ప్రేమగా మారింది. ఇరు కుటుంబాల అంగీకారంతో ఇప్పుడు పెళ్లికి సిద్ధమవుతున్నారు. అల్లువారి కుటుంబంలో మరోసారి శుభకార్యం జరగబోతుండటంతో అభిమానుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.

# 4 ఓవర్లు.. 8 వికెట్లు..

## చరిత్ర సృష్టించిన యువ సంచలనం!



**థింపూ** టీ20 క్రికెట్ చరిత్రలో ఇప్పటివరకు ఎవరూ సాధించని అరుదైన ఘనతకు భూటాన్ యువ స్పిన్నర్ సోనమ్ యేషే శ్రీకారం చుట్టాడు. మయన్మార్‌తో జరిగిన మూడో టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో యేషే అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శనతో ప్రపంచ క్రికెట్ దృష్టిని తనవైపు తిప్పుకున్నాడు. నాలుగు ఓవర్లలో కేవలం 7 పరుగులు మాత్రమే ఇచ్చి ఏకంగా 8 వికెట్లు పడగొట్టడంతో ప్రత్యర్థి జట్టు 45 పరుగులకే కుప్పకూలింది.ని 127 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన మయన్మార్ బ్యాటర్లు యేషే స్పిన్ ముందు పూర్తిగా చేతులెత్తేశారు. ప్రతి ఓవర్‌లోనూ వికెట్లు పడుతుండటంతో మ్యాచ్ ఏకపక్షంగా మారింది. ఈ ప్రదర్శనతో టీ20 ఫార్మాట్‌లో ఒకే మ్యాచ్‌లో ఎనిమిది వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా యేషే చరిత్ర సృష్టించాడు. ఇప్పటివరకు పురుషుల టీ20 అంతర్జాతీయాల్లో గరిష్ఠంగా 7 వికెట్లే నమోదవ్వగా, ఆ రికార్డును అతడు బద్దలు కొట్టాడు.ని ఈ సిరీస్ మొత్తంలోనూ యేషే ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో 12 వికెట్లు పడగొట్టి భూటాన్ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. క్రమశిక్షణతో కూడిన లైన్, లెంగ్త్, అద్భుతమైన టర్న్‌తో బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టిన ఈ యువ స్పిన్నర్ భవిష్యత్తులో అంతర్జాతీయ క్రికెట్‌లో మరింత పెద్ద సంచలనాలకు సిద్ధంగా ఉన్నాడని క్రికెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. భూటాన్ క్రికెట్ చరిత్రలో ఈ మ్యాచ్ ఒక మైలురాయిగా నిలవనుందని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# మెల్‌బోర్న్ పిచ్‌పై ఐసీసీ అసంతృప్తి..



**సిడ్నీ** యాషెస్ సిరీస్‌లో భాగంగా మెల్‌బోర్న్ వేదికగా జరిగిన నాలుగో టెస్టు మ్యాచ్ కేవలం రెండు రోజుల్లోనే ముగియడం తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించినప్పటికీ, టెస్టు మ్యాచ్ ఇంత త్వరగా ముగియడంపై క్రికెట్ వర్గాల్లో విస్తృత విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ క్రికెట్ మండలి మెల్‌బోర్న్ పిచ్‌పై సమీక్ష చేపట్టి తన తుది నివేదికను విడుదల చేసింది.ని ఐసీసీ పిచ్ అండ్ ఔట్‌ఫీల్డ్ మానిటరింగ్ విధానంలో భాగంగా చేసిన పరిశీలనలో మెల్‌బోర్న్ పిచ్‌ను అసంతృప్తికరంగా ప్రకటించింది. ఈ పిచ్‌కు ఒక డీమెరిట్ పాయింట్ కూడా విధించినట్లు వెల్లడించింది. మ్యాచ్ రిఫరీ జెఫ్ క్రోవ్ సమర్పించిన నివేదిక ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.ని నివేదిక ప్రకారం తొలి రోజే ఇరుజట్ల కలిపి మొత్తం 20 వికెట్లు పడిపోయాయి. రెండో రోజున మరో 16 వికెట్లు కూలడంతో మ్యాచ్ పూర్తిగా బౌలర్ల ఆధిపత్యంలోనే సాగింది. రెండు రోజుల్లో మొత్తం 36 వికెట్లు పడిపోవడం టెస్టు క్రికెట్ స్వభావానికి విరుద్ధమని ఐసీసీ అభిప్రాయపడింది. ముఖ్యంగా ఒక్క బ్యాటర్ కూడా అర్ధ శతకం సాధించలేకపోవడం పిచ్ స్వభావాన్ని స్పష్టంగా చూపిందని నివేదికలో పేర్కొన్నారు.ని మార్గదర్శక నిబంధనల ప్రకారం బ్యాటింగ్, బౌలింగ్ రెండింటికీ సమతూకం ఉండాల్సిన అవసరం ఉందని ఐసీసీ గుర్తు చేసింది. కానీ మెల్‌బోర్న్ పిచ్ పూర్తిగా బౌలర్లకు అనుకూలంగా మారడంతో మ్యాచ్ నాణ్యతపై ప్రభావం పడిందని స్పష్టం చేసింది. ఈ కారణంగానే పిచ్‌ను అసంతృప్తికరంగా గుర్తిస్తూ వేదికకు డీమెరిట్ పాయింట్ విధించినట్లు జెఫ్ క్రోవ్ తన నివేదికలో తెలిపారు.ని ఈ నిర్ణయంతో భవిష్యత్‌లో మెల్‌బోర్న్ వేదికపై పిచ్ తయారీపై మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. టెస్టు క్రికెట్ గౌరవాన్ని కాపాడేందుకు ఇలాంటి అంశాలపై కఠినంగా వ్యవహరిస్తామని ఐసీసీ స్పష్టమైన సంకేతాలు ఇచ్చింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com